విద్యుత్ ఉద్యోగుల నిరసన

నవతెలంగాణ -భువనగిరిరూరల్

తెలంగాణ రాష్ట్ర విద్యుత్ ఉద్యోగుల ఐక్య కార్యాచరణ సమితి పిలుపుమేరకు యాదాద్రి జిల్లా ప్రాంతీయ కార్యవర్గం ఆధ్వర్యంలో విద్యుత్ సర్కిల్ కార్యాలయంవద్ద విద్యుత్ ఉద్యోగులు శుక్రవారం భోజన విరామ సమయంలోనిరసన తలెఇపారు. ఈ సందర్భంగా విద్యుత్ జేఏసీ నాయకులు మాట్లాడుతూ విద్యుత్ ఉద్యోగుల 2022 వేతన సవరణ, ఈపీఎఫ్ నుండి జీపీఎఫ్ మార్పిడి , ఆర్టిజన్లకు పర్సనల్ పే బేసిక్ లో కలుపుతూ పీఆర్సీ, అన్లిమిటెడ్ మెడికల్ పాలసీ తదితర దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించాలని డిమాండ్చేశారు. ఈ కార్యక్రమంలో జె ఏ సి చైర్మన్ ఎస్ అమర్నాథ్, కన్వీనర్ కో కన్వీనర్లు కే శ్రీనివాసులు, నరేష్ కుమార్ ఏడిఈ బొబ్బిలి మురళి, యంఆర్ రవీందర్, బి సత్యనారాయణ, పడిగం యాదగిరి , స్వరూప, శ్రీదేవి, స్వప్న , విజయ, విద్యుత్ ఉద్యోగ నాయకులు , బండారు శ్రీనివాసు, మీర్జా షకీల్ బేగ్, ప్రభాకర్ రెడ్డి, , సిద్ధి లింగం, ధరణికోట నరేష్,బి రమేష్, రవికుమార్, శ్రీనివాసమూర్తి ,తదితరులు పాల్గొన్నారు.



అనుదినం జనస్వరం

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రిభువనగిరి

1

శనివారం 04 మార్చి 2023

శ్రీరామలింగేశ్వరస్వామి ఉత్సవాలకు ఎమ్మెల్యేకు ఆహ్వానం

నవతెలంగాణ-మోత్కూరు

మున్సిపల్ కేంద్రంలో ఈనెల 6 నుంచి 14 వరకు జరిగే శ్రీ రామలింగేశ్వరస్వామి ఉత్సవాలకు తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిశోర్ కుమార్ ను ఆలయ కమిటీ సభ్యులు ఆహ్వానించారు. తిరుమలగిరిలోనిఎమ్మెల్యే నివాసంలో శుక్రవారం ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే కిశోర్ కుమార్‌ను మర్యాద పూర్వకంగా కలిసి ఆహ్వానపత్రం అందజేసి స్వామివారి ఉత్సవాలకు హాజరుకావాలని కోరారు. ఆలయం చుట్టూ సీసీ, సుందరీకరణ కోసం రూ.6 లక్షల నిధులు కేటాయించడం పట్ల ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ గుండగోని రామచంద్రు, సభ్యులు కారుపోతుల వెంకన్న, బుర్ర యాదయ్య, బుర్ర నర్సయ్య, మొరిగాల రాజయ్య, బయ్యని రాజు,మొరిగాల శ్రీనివాస్, బొల్లెపల్లి సీతయ్య, ఉయ్యాల అంజయ్య, బందెల రవి తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

- సీఐటీయూ జిల్లా కార్యదర్శి కోమటిరెడ్డి చంద్రారెడ్డి
- వంటావార్పుతో నిరసన



నవతెలంగాణ- భువనగిరిరూరల్

కేంద్రంలోని బీజేపీ, రాష్ట్రంలోని బీఆర్ఎస్ ప్రభుత్వాలు అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం రాష్ట్రంలో గ్రాట్యుటీ చట్టాన్ని అమలు చేయాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి కోమటిరెడ్డి చంద్రారెడ్డి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. మూడో శుక్రవారం ప్రదర్శన నిర్వహించి కలెక్టరేట్ గేటు ఎదుట వందలాది మందితో ధర్నా నిర్వహించారు. వంటావార్పు చేసి నిరసనతెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమస్యలు పరిష్కారమయ్యేవరకు పోరాడుతామన్నారు. అవసరమైతే రానున్నకాలంలో నిరవధిక సిద్ధమవుతామని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను హెచ్చరించారు. కేంద్ర బీజేపీ ప్రభుత్వం తెచ్చిన 4 లేబర్ కోడ్స్ ను రద్దు చేయాలని, ఐసీడీఎస్‌కు కేంద్రం బడ్జెట్ పెంచాలని, నూతన జాతీయ విద్యావిధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు కల్లూరి మల్లేశం, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు దాసరి పాండు, అంగన్వాడీ యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బూరుగు స్వప్న, చిలువేరు రమాకుమారి, జిల్లా సహాయ కార్యదర్శి బోడ భాగ్య, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేశం, నాయకులు సునంద, అరుణ, సఫియా, పద్మ షాహెద, శోభ, వసంత, జయప్రద, సునిత, భాగ్య అనురాధ, కళ్యాణి, కవిత, రమా, సంతోష, భాగ్యలక్ష్మి, ఉమ, రాధిక, రమ్య, భూలక్ష్మి, జంగమ్మ రుక్మిణి, భువనేశ్వరి, జయమ్మ, మాధవి, మంజుల, విజయలక్ష్మి సరిత, రమాదేవి, బాలలక్ష్మి, వసంత, సావిత్రి, రూప పాల్గొన్నారు.



మోడీ మోసం బట్టబయలు

- గుజారాతీలకు 19 లక్షల కోట్లు దోచిపెట్టారు
- బీజేపీ పంచన చేరిన రాహుల్
- దేశం యావత్ బీఆర్ఎస్ వైపే
- సీఎం కేసీఆర్ నేతృత్వంలోనే దారిద్ర్య నిర్మూలన
- కేంద్రంపై మంత్రి జగదీశ్‌రెడ్డి మండిపాటు

నవతెలంగాణ-నల్లగొండ

ప్రధాని మోడీ మోసం బట్టబయలయిందని విద్యుత్ శాఖామంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి పేర్కొన్నారు. కేంద్రప్రభుత్వం వంటగ్యాస్ ధరలు పెంచాడాన్ని నిరసిస్తూ శుక్రవారం జిల్లా కేంద్రంలో స్థానిక శాసనసభ్యులు కంచర్ల భూపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో వేలాదిమంది మహిళలు ఖాళీ సిలిండర్ల ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక పెద్ద గడియారం చౌరస్తా వద్ద జరిగిన బహిరంగ సభకు ముఖ్య అతిథిగా మంత్రి జగదీశ్‌రెడ్డి హాజరై మాట్లాడారు. యావత్ భారత దేశంలో ప్రజల నుండి వసూలు చేస్తున్న సొమ్మునంతా గుజరాతిలకు దోచిపెట్టారని ఆయన ఆరోపించారు. ఇప్పటివరకు 19 లక్షల కోట్ల ప్రజల సొమ్మును ఆదాని, అంబానీలకు దోచిపెట్టడమే ఇందుకు నిదర్శనమన్నారు. అందులో మెజారిటీ మొత్తం తెలంగాణా ప్రజల సొమ్మేనని తెలిపారు. వ్యవసాయంతో పాటు వ్యాపార, వాణిజ్య గృహ వినియోగదారులకు 24 గంటల నిరంతర విద్యుత్ సరఫరాతో పాటు కళ్యాణలక్ష్మీ, షాదిముబారక్, ఆసరా ఫించన్లు, కేసీఆర్ కిట్ వంటి విప్లవాత్మకమైన సంక్షేమ పథకాలతో ప్రజల నోళ్ళలో నిత్యం నానుతున్నారన్నారు. మోదీ ప్రధానిగా ఎన్నికయిన రోజున 350 రూపాయలు ఉన్న గ్యాస్ బండ ఈ రోజు 1200కు పెరగడమే మోదీని ప్రజలు గుర్తుంచుకోవడానికి కారణమైందని విమర్శించారు. ప్రపంచ మార్కెట్‌లో క్రూడ్ ఆయిల్ ధరలు అప్పుడూ ఇప్పుడూ 100 డాలర్లే నన్నాని తెలిపారు. అటువంటప్పుడు గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలు పెంచడమెందని కేంద్రాన్ని నిలదీశారు. కాంగ్రెస్ పార్టీ నేత రాహుల్ గాంధీ బీజేపీ పంచన చేరారని విమర్శించారు. ఇద్దరు ఒక్కటై దేశాన్ని దోచుకుంటున్నారన్నారు. గుజరాత్‌లో అత్యంత ప్రతిష్టాత్మకంగా ఎన్నికలు జరుగుతుంటే ప్రచారానికి రాహుల్ గాంధీ ఎగనామం పెట్టడమే ఇందుకు నిదర్శనమన్నారు. మునుగోడులో ఉప ఎన్నికలు జరుగుతున్నప్పుడు భారత జోడో యాత్ర పేరుతో తెలంగాణాలో పర్యటిస్తున్న రాహుల్ గాంధీ మునుగోడు ఎన్నికల ప్రచారానికి రాక పోవడం వెనుక దాగి ఉన్న మర్మం కుడా రాహుల్ గాంధీకి ప్రధాని మోదీకి ఉన్న సంబంధాలే కారణమన్నారు. యావత్ భారతదేశం బీఆర్ఎస్ వైపే చూస్తుందన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలోనే దారిద్ర్య నిర్మూళన జరుగుతుందన్న విశ్వసనీయత దేశ ప్రజల్లో బలంగా పెరిగిందన్నారు. పెరిగిన గ్యాస్ ధరలతో సామాన్యుడి నడ్డి విరుస్తున్నారన్నారు. ఈ ధర్నా కార్యక్రమంలో జిల్లా ప్రజాపరిషత్ చైర్మెన్ బండా నరేందర్‌రెడ్డి, పట్టణ మున్సిపల్ చైర్మెన్ మందడి సైదిరెడ్డి, జిల్లా గ్రంధాలయ చైర్మెన్ రేగట్ట మల్లికార్జున్‌రెడ్డి, వివిధ మండలాల అధ్యక్షులు, మున్సిపల్ కౌన్సిలర్లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

లాటరీ పద్ధతి ద్వారా డబల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్దిదారుల ఎంపిక

- రిజర్వేషన్ ప్రకారం పంపిణీ
- అర్ధరాత్రి 12 గంటల వరకు నిరీక్షణ



నవతెలంగాణ-దేవరకొండ

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన డబల్ బెడ్‌రూమ్ పథకం ద్వారా దేవరకొండలో పేదల సొంతింటి కల సహకారం అయింది. మండలంలోని కొండ భీమనపల్లి గ్రామపంచాయతీ శివారులో దేవరకొండ మున్సిపాలిటీ వాసుల కోసం పట్టణ శివారులో 544డబల్ బెడ్ రూమ్‌లను నిర్మించారు. వీటిలో 60 గృహాలను కొండ భీమనపల్లి గ్రామస్తులకు కేటాయించారు. మిగిలిన 484 డబల్ బెడ్ రూమ్‌లకు గురువారం రాత్రి స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఆర్డీఓ గోపి రామ్ అధ్యక్షతన రెవెన్యూ సిబ్బంది రిజర్వేషన్ల ప్రకారం లాటరీ పద్ధతిలో లబ్దిదారులను ఎంపిక చేశారు. డబల్ బెడ్‌రూమ్ ఇండ్ల కోసం పట్టణానికి చెందిన 1,725 మంది డబల్ బెడ్ రూమ్ ఇళ్ల కోసం దరఖాస్తులు చేసుకున్నారు. గత రెండు మూడు రోజులపాటు పట్టణంలో వార్డుల వారిగా రెవెన్యూ అధికారులు దరఖాస్తులను పరిశీలించి 585 మంది లబ్దిదారులుగా అర్హత గల వారిని గుర్తించారు. వార్డుల వారిగా రిజర్వేషన్ ప్రాతిపదికన ఎస్సీల నుండి 96 మంది అర్హులుగా గుర్తించగా 82మందికి, ఎస్టీలలో 15 మంది అర్హులుగా గుర్తించగా 29 (6శాతం) ఇండ్లు మైనార్టీలలో 175 మందిని అర్హులుగా గుర్తించగా 58 (12 శాతం) ఇండ్లు , ఇతరులకు 315 గృహాల చొప్పున కేటాయించి లాటరీ ద్వారా ఎంపిక చేశారు. రిజర్వేషన్ల ప్రకారం లాటరీ ద్వారా ఎంపిక చేసిన అనంతరం ఎస్సీ మైనార్టీలలో ఉన్న అర్హత గల వారిని ఇతర దరఖాస్తులలో కలిపి లాటరీ ద్వారా లబ్దిదారులను ఎంపిక చేశారు. ఎస్టీలలో 29 డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఉన్నప్పటికీ అర్హులు తక్కువగా ఉండడంతో మిగిలిన 14 డబల్ బెడ్ రూమ్ ఇండ్లను ఇతర గ్రూపులకు చెందిన వారికి ఎంపిక చేశారు. మరో 101 మందికి డ్రాలో డబల్ బెడ్ రూమ్ ఇల్లు రాకపోవడంతో ప్రజా ప్రతినిధులపై, అధికారులపై, శాపనార్థాలు పెడుతూ ప్రశాంతంగా వెళ్ళిపోయారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో గోపిరామ్, డీఏవో సంఘమిత్ర, తహసీల్దారులు రాజు, అరుణ, దేవదాసు, రెవెన్యూ సిబ్బంది హర్షద్, అయూబ్, వెంకట్, తదితరులు పాల్గొన్నారు.

ఏడు గంటల పాటు నిరీక్షణ...

సాయంత్రం ఐదు గంటలకు ప్రారంభం కావలసిన డబల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్దిదారుల ఎంపిక ప్రక్రియ అధికారుల అపసోపాల మధ్య గురువారం రాత్రి 9 గంటలకు లాటరీ ప్రక్రియను ప్రారంభించారు. అర్ధ రాత్రి 12 గంటలకు లబ్దిదారుల ఎంపిక డ్రా ముగిసింది. ఇండ్ల కోసం ఏడు గంటలపాటు నిరీక్షించాల్సి వచ్చింది. కొంతమంది మహిళలు అసహనానికి గురయ్యారు. డబల్ బెడ్ రూమ్ ఇండ్ల ఎంపిక ప్రక్రియలో అవకతవకలు జరిగాయని పలువురు ఆరోపించారు .మొదట్లో అర్హులుగా చూపిన వారిని తర్వాత అనర్హులుగా తొలగించారని, ఇల్లు ఉన్నవారికి సైతం డబల్ బెడ్ రూమ్ లకు అర్హులుగా ఎంపిక చేశారని కొందరు ఆరోపించారు. డబల్ బెడ్ రూమ్ ఇల్లు మహిళల కేటాయించడంతో అర్ధరాత్రి వరకు మున్సిపల్ కార్యాల ఆవరణలోనే పడిగాపులు కాశారు. లాటరీ సమయంలో పెద్ద ఎత్తున ప్రజలు తరలి రావడంతో పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు .దేవరకొండ సీఐ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఎస్సై బాల కృష్ణ భద్రత ఏర్పాట్లు చేపట్టారు.

మొక్కల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలి

- జిల్లా పరిషత్ సీఈవో ప్రేమ్ కరణ్‌రెడ్డి

నవతెలంగాణ-మర్రిగూడ

మొక్కల పట్ల ప్రతి ఒక్కరు ప్రత్యేక శ్రద్ధ కనబరచాలని జిల్లా పరిషత్ సీఈవో, ఇన్చార్జ్ డీఆర్డీఓ ప్రేమ్ కరణ్ రెడ్డి అన్నారు. శుక్రవారం మర్రిగూడ మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో జే. వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఉపాధి హామీ పనులపై సమీక్ష సమావేశానికి ఆయన ముఖ్యఅతిధిగా హాజరై మాట్లాడారు. నాటిన మొక్కలు 100శాతం బ్రతికే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ప్రతి మండలంలోని మూడు నుంచి ఐదు గ్రామాలు ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దాలని, ప్రతి కుటుంబానికి వందరోజుల పని దినాలు కల్పించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో శ్రీనివాస్ రెడ్డి, ఎంపీఓ ఝాన్సీ, ఏపీఎం సంకు హరి, ఏపిఓ వెంకటేశం, పంచాయతీ కార్యదర్శులు, టెక్నికల్ అసిస్టెంట్లు, సీసీలు, ఫీల్డ్ అసిస్టెంట్లు, తదితరులు పాల్గొన్నారు.





మిషన్ భగీరథ నీటి సరఫరా జరిగేలా చూడాలి

నవతెలంగాణ- సూర్యాపేట కలెక్టరేట్

మిషన్ భగీరథ ద్వారా నిరంతర నీటి సరఫరా కై మెరుగైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్రావు సంబంధంతో ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఉదయం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో స్పెషల్ ఆఫీసర్లు, మిషన్ భగీరథ పై ఇంట్రా గ్రిడ్ ఏఈ, డిఈ లతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సూర్యాపేట జిల్లాలో మిషన్ భగీరథ ద్వారా త్రాగునీరు సరఫరాపై సమీక్షించారు. రాబోయే వేసవి కాలంలో ఎలాంటి త్రాగునీరు ఎద్దడి లేకుండా తగు చర్యలు తీసుకోవాలని ఇంజనీరింగ్ అధికారులకు ఆదేశించారు. గ్రామ లలో పంచాయతీ సెక్రెటరీలు మిషన్ భగీరథ సిబ్బంది ప్రతివారం ప్రత్యేక సమావేశాలు ఏర్పరచుకొని తాగునీటి సమస్యలు తలెత్తకుండా చూడాలన్నారు. గ్రామాలలో త్రాగునీటి సమస్యలపై ముందుగా మండల్ స్పెషల్ ఆఫీసర్ కు తెలియజేయాలని పేర్కొన్నారు. వారంలో ప్రతి సోమవారం సాయంత్రం, గురువారం ఉదయం మిషన్ భగీరథ అధికారులు, ఆర్డబ్ల్యూఎస్ ఇంజనీర్లు, పంచాయతీరాజ్ ఇంజనీర్లు, రోడ్లు భవనాల శాఖ, విద్యుత్ శాఖ ఇంజనీర్లు సమావేశం ఏర్పరచుకొని తాగునీటి సమస్యల పరిష్కారానికి చర్చించాలన్నారు. గ్రామాలలో కొన్నిచోట్ల పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులు ఆర్ అండ్ బి అధికారులు వేస్తున్న సిసి రోడ్లు, సైడ్ డ్రైన్స్ నిర్మాణాల కారణంగా మిషన్ భగీరథ పైప్ లైన్లకు ఆటంకాలు ఏర్పడుతున్నాయని, సంబంధిత శాఖ ఇంజనీరింగ్ అధికారులు తగు చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామపంచాయతీ సిబ్బంది మున్సిపల్ సిబ్బంది మిషన్ భగీరథ పై కూడా మానిటరింగ్ చేయాలని కలెక్టర్ తెలిపారు. మిషన్ భగీరథ పై ఈఈ లు వెబెక్స్ ద్వారా ప్రతి సోమవారం గురువారం ఏఈలు డి ఈ లతో రివ్యూ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఇంజనీరింగ్ అధికారులు అందరూ వెబెక్స్ యాప్ ను డౌన్లోడ్ చేసుకుని సిద్ధంగా ఉండాలన్నారు. ప్రతిరోజు ఉదయం డి ఆర్ డి ఓ, డిపిఓ, సిఈఓ, లు గ్రామాలలో క్షేత్ర పరిశీలన చేయాలన్నారు. ఇప్పటివరకు జిల్లాలోమిషన్ భగీరథలో ఇంట్రా విభాగంలో 214 సమస్యలను గుర్తించడమైనదని గ్రిడ్ విభాగంలో 178 సమస్యలను గుర్తించడం జరిగిందని ఇప్పటివరకు 60 సమస్యలను ఇంజనీరింగ్ అధికారులు పరిష్కరించడం జరిగిందని,వేసవి ని దృష్టిలో పెట్టుకొని 15 రోజుల్లోగా సమస్యలన్నిటిని పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అన్నారు. తుంగతుర్తి పరిధిలోని మిషన్ భగీరథ పథకం ద్వారా తాగు నీటి సరఫరా బాగా జరుగుతున్నదని డీఈలను కలెక్టర్ మెచ్చుకున్నారు. అలాగే ఆత్మకూర్, మోతే, పెన్ పహాడ్, ఏఈలను కలెక్టర్ అభినందించారు . నూతన కలెక్టరేట్ కార్యాలయ పనులు మే 31వ తేదీ కల్లా పూర్తిచేయాలని ఆర్ అండ్ బి అధికారులకు కలెక్టర్ ఆదేశించారు . అనంతరం ఈ ఆఫీస్ ఫైల్ ప్రాసెసింగ్ పై జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించి ఈ ఆదివారం వరకు పాత ఫైలింగ్ పద్ధతి విధానం అమలులో ఉంటుందని తదుపరి జిల్లా శాఖల నుండి పేపర్ రహిత ఈ ఆఫీస్ విధానం అమలులో ఉంటుందని అధికారులు అందరూ తప్పక పాటించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ పాటిల్ హేమంత్ కేశవ్ అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎస్ మోహన్ రావు మిషన్ భగీరథ ఎస్సి సురేష్, ఈఈ లు పాపారావు, రామారావు, జడ్పీ సీఈవో సురేష్ కుమార్, ఆర్డీవోలు కిషోర్ కుమార్ ,వెంకారెడ్డి, జిల్లా స్పెషల్ ఆఫీసర్లు డీఈలు, ఏఈలు సిబ్బంది పాల్గొన్నారు.

శాసనమండలి డిప్యూటీ చైర్మెన్‌కు సన్మానం

నవతెలంగాణ-మాడుగులపల్లి

ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు బండ ప్రకాష్ ముదిరాజ్ శాసనమండలి డిప్యూటీ చైర్మెన్‌గా ప్రమాణ స్వీకారం చేసి మొదటిసారిగా నల్లగొండ జిల్లాకు వచ్చిన సందర్భంగా బండ ప్రకాష్ ముదిరాజును జిల్లా అధ్యక్షులు వెలుగు రవి ముదిరాజ్ ఆధ్వర్యంలో శుక్రవారం మాడుగులపల్లి మండల ముదిరాజ్ మహాసభ అధ్యక్షులు తవిటి సైదులు ముదిరాజ్ సన్మానించారు. ఈ కార్యక్రమంలో తవిటి లక్ష్మణ్, మండల ముదిరాజ్ నాయకులు పాల్గొన్నారు.

నల్లగొండరూరల్ ::తెలంగాణ రాష్ట్ర శాసనమండలి డిప్యూటీ చైర్మన్‌గా నూతనంగా ఎన్నికైన బండ ప్రకాష్ ముదిరాజ్ నల్లగొండ జిల్లా కేంద్రానికి వచ్చిన సందర్భంగా తెలంగాణ రాష్ట్ర మత్స్యకారుల సంఘం తరపున శుక్రవారం వారి కార్యాలయంలో సత్కరించి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా మత్స్యకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లోకనబోయిన వెంకటరమణ ముదిరాజ్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎమ్మెస్ రాష్ట్ర కార్యదర్శి జోగు ఆంజనేయులు ముదిరాజ్, దాసరి సత్యనారాయణ ముదిరాజ్, రాష్ట్ర కోశాధికారి సింగారం మల్లయ్య ముదిరాజ్, నర్సింహ ముదిరాజ్, కనగల్ చెరువు మత్స్య సొసైటీ అధ్యక్షుడు బుక్క అంజయ్య చెరువు సొసైటీ సభ్యులు, నకిరేకల్ సొసైటీ అధ్యక్షుడు బండమీది నర్సింహ ముదిరాజ్, ఉపాధ్యక్షుడు తలారి సైదులు, కార్యదర్శి మెరుగు మైసయ్య తదితరులు పాల్గొన్నారు.



నందికొండలో ఇండ్ల క్రమబద్ధీకరణకు ముందడుగు

నవతెలంగాణ-నాగార్జునసాగర్

నందికొండలోని ఎన్నెస్పీ ఇండ్ల 59 జీవో ప్రకారం క్రమబద్ధీకరణలో భాగంగా, ప్రభుత్వం అర్హులుగా గుర్తించిన ఇండ్ల హక్కుదారుల నుండి మూడు వాయిదాలలో నగదును చెల్లింపులను చేపట్టింది. నగదు చెల్లించిన వారికి ఇండ్ల స్థలను రెవిన్యూ సిబ్బంది శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా సిబ్బంది మాట్లాడుతూ 59 జీవోలో అర్హులుగా గుర్తించి వారికి ఇండ్ల రిజిస్ట్రేషన్ పక్రియను ప్రభుత్వం చేపడుతుందని, ఇందులో భాగంగా నగదు చెల్లింపులు చేసిన వారి ఇండ్ల కొలతలను పరిశీలిస్తున్నామన్నారు. ఈ ఇండ్లకు నిడమనూరు సబ్ రిజిస్టర్ కార్యాలయం ఇండ్ల పట్టాలకు నమోదు కార్యక్రమం కొనసాగుతుందని తెలిపారు. శుక్రవారం హిలాకాలనీలోని 15 ఇండ్లకు పరిశీలించామన్నారు. ఈ కార్యక్రమంలో సర్వేయర్ రవి, వీఆర్ఏ సైదులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



పాఠశాలల తనిఖీ



చిట్యాలటౌన్ : చిట్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కాంప్లెక్స్ పరిధిలోని పలు పాఠశాలలను శుక్రవారం కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు గోగికార్ మాధవి సందర్శించి తనిఖీ చేశారు. ఎఫ్.ఎల్.ఎన్ ప్రోగ్రాం పరిశీలనలో భాగంగా వట్టిమర్తి, ప్రాథమిక పాఠశాల ఉన్నత పాఠశాల, చిట్యాల ప్రాథమిక పాఠశాల, చిట్యాల పట్టణంలోని ముత్యాలమ్మ గూడెం ప్రాథమిక పాఠశాల, ఉర్దూ మీడియం ప్రాథమిక పాఠశాలలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. అనంతరం ఆయా పాఠశాలల అన్ని రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించి పాఠశాల ప్రధానోపాధ్యాయులకు ఇందుకు సంబంధించిన తగు సూచనలను చేశారు. ఈ కార్యక్రమంలో చిట్యాల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు గోగికార్ మాధవితో పాటుగా క్లస్టర్ రిసోర్స్ పర్సన్ జాను కిషోర్, ఎస్. శంకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం



నవతెలంగాణ-చిట్యాలటౌన్

చిట్యాల మున్సిపాలిటీ పరిధిలోని 6వ వార్డులో రాజ్యసభ సభ్యులు కే.కేశవరవు నిధుల నుండి 10 లక్షల రూపాయలతో నిర్మించనున్న సీసీ రోడ్డు పనులను మున్సిపల్ చైర్మెన్ కోమటిరెడ్డి చిన్న వెంకట్‌రెడ్డి శుక్రవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మెన్ కూరెళ్ల లింగస్వామి, కౌన్సిలర్లు పందిరి గీత రమెష్, కోనేటి కృష్ణ,రేముడాల లింగస్వామి, నాయకులు జిట్ట బొందేయ్య, సిలువేరు శేఖర్, జామండ్ల శ్రీనివాస్ రెడ్డి, గోధుమ గడ్డ జెలందర్‌రెడ్డి, ఎస్‌కే. షడకూరు, జిట్ట చంద్రకాంత్, శీల సత్యనారాయణ, దాసరి నర్సింహా, గంట శ్రీనివాస్‌రెడ్డి, ఆరూరి సతయ్య, పోలేపల్లి సత్యనారాయణ, జోగు శ్రీకాంత్, కాలిని వాసులు పాల్గొన్నారు.

వంటింట్లో గ్యాస్ పిడుగు...

- కేంద్ర ప్రభుత్వం ప్రజలను మోసం చేసింది
- గ్యాస్ ధర తగ్గించాలని ఆర్డీవో కార్యాలయం ముందు ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ ధర్నా


దేవరకొండ

నవతెలంగాణ-దేవరకొండ

నిత్యవసర వస్తువుల ధరలతో ఉక్కిరి బిక్కిరి అవుతున్న సామాన్య ప్రజల మీద వంటింట్లో గ్యాస్ పిడుగు లాగా కేంద్ర ప్రభుత్వం మరో గుదిబండ మోపిందని దేవరకొండ ఎమ్మెల్యే, టీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ ఆరోపించారు. శుక్రవారం దేవరకొండ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరను తగ్గించాలని డిమాండ్ చేస్తూ ఆర్డీవో కార్యాలయం ముందు కట్టెల పొయ్యి మంట పెట్టి, వంట చేస్తూ నిరసనతో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. వంటగ్యాస్ ధరను మరోసారి పెంచి పేదోడికి కట్టెల పొయ్యిపై వంట చేసుకునే పరిస్థితిని మోడీ తీసుకొచ్చారన్నారు. మోడీ నమ్మించి మోసం


మునుగోడు

చేశారన్నారు. మూడు రాష్ట్రాల ఎన్నికల అనంతరం గ్యాస్ ధర పెంచాడని ఎన్నికలకు ముందు పెంచితే మోడీని దించే వారన్నారు. అంతకుముందు కేంద్ర ప్రభుత్వానికి, మోడీకి, వ్యతిరేకంగా మహిళలు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అనంతరం ఆర్డీఓ గోపిరామ్‌కు ఎమ్మెల్యే ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఆర్డీవో కార్యాలయానికి పెద్ద ఎత్తున బీఆర్ఎస్ కార్యకర్తలు రావడంతో పోలీసులు భారీ బందోభస్తు ఏర్పాటు చేశారు. డీఎస్పీ నాగేశ్వరరావు, ఆధ్వర్యంలో సీఐ శ్రీనివాసు, కొండమల్లేపల్లి సీఐ రవీందర్ భద్రత ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ ఆలంపల్లి నరసింహ, వైస్ చైర్మెన్ మహమ్మద్ రహత్ అలీ, ఎంపీపీలు నల్లగాసు జాన్‌యాదవ్, వంగాల ప్రతాపరెడ్డి, జెడ్పీటీసీ మారుపాకుల అరుణ సురేష్‌గౌడ్, రాష్ట్ర నాయకులు కంకణాల


నాంపల్లి

వెంకట్ రెడ్డి, దసరా నాయక్, ముత్యాల సర్వయ్య, చంద్రశేఖర్ రెడ్డి, వల్లపురెడ్డి, లోకసాని తిరుపతయ్య, చింతపల్లి సుభాష్, సరిత నరసింహయ్య, కేసాని లింగారెడ్డి, కుంభం శ్రీనివాస్‌గౌడ్, అంజిరెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

మర్రిగూడ : దేశంలో బీజేపీ ప్రభుత్వ పాలన పేదలకు గుదిబండలా మారిందని ఎంపీపీ మెండు మోహన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మర్రిగూడ మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట గ్యాస్ ధరలపై ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడారు. అనంతరం గ్యాస్ ధరలు తగ్గించాలని తహసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ పాశం సురేందర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ అనంతరాజు గౌడ్, వైస్ ఎంపీపీ కట్కూరి వెంకటేశం, మాల్ మార్కెట్ కమిటీ చైర్మెన్ దంటు జగదీశ్వర్, మండల అధ్యక్షులు తోటకూరి శంకర్, రైతుబంధు సమితి కన్వీనర్ బచ్చు రామకృష్ణ దళిత బంధు జిల్లా డైరెక్టర్ లపంగి నరసింహ, పందుల రాములు, పందుల పాండు, తదితరులు పాల్గొన్నారు.

మునుగోడు : కేంద్ర ప్రభుత్వం పేద ప్రజల నడ్డి విచ్చే విధంగా గ్యాస్ ధరలు పెంచడంతో రాబోయే ఎన్నికలలో మహిళలు మోడీకి ఎసర్ పెట్టడం ఖాయమని మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద గ్యాస్ బండకు దండ వేసి, కట్టెల పొయ్యిపై చాయ్


మర్రిగూడ

చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు బండ పురుషోత్తంరెడ్డి, ఎంపీపీ కర్నాటి స్వామి యాదవ్, వైస్ ఎంపీపీ అనంత వీణ స్వామిగౌడ్, మండల ప్రధాన కార్యదర్శి పగిల సతీష్ , చండూరు మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ జాజుల అంజయ్య గౌడ్, ఎంపీటీసీలు ఈద నిర్మల శరత్‌బాబు, బొడ్డు శ్రావణి నాగరాజుగౌడ్, పోలగోని విజయలక్ష్మి సైదులుగౌడ్, సర్పంచులు గుర్రం సత్యం, కంచి జ్యోతి ప్రసాద్, గుర్రాల పరమేష్, బొజ్జ సుజాత శీను, తదితరులు ఉన్నారు.

చండూర్ :కేంద్రప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలను నిరసిస్తూ చండూర్ మునిసిపల్ కేంద్రంలో శుక్రవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ కళ్యాణి, మున్సిపల్ చైర్ పర్సన్ తోకల చంద్రకల వెంకన్న మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండలంఅధ్యక్షులు వెంకన్న, మునిసిపల్ పట్టణ అధ్యక్షులు భూతరాజు దశరథ,కౌన్సిలర్ కోడి వెంకన్న, సర్పంచుల ఫోరమ్ అధ్యక్షులు ముడిగే ఎరన్న,కార్యకర్తలు పాల్గొన్నారు.

గట్టుప్పల్ మండల కేంద్రంలో

గట్టుప్పల్ మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ మండల కన్వీనర్ ఇడం కైలాసం ఆధ్వర్యంలో పెరిగిన గ్యాస్ ధరలు తగ్గించాలని మండల చౌరస్తాలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు గట్టుపల గ్రామ సర్పంచ్ కుమారి ఇడం రోజా, ఇడం కైలాసం మాట్లాడారు. ఈ కార్యక్రమంలో తెరట్ పల్లి సర్పంచ్ వీరమల్ల శ్రీశైలం, అంతంపేట సర్పంచ్ మాదగాని శంకర్,


చండూరు

ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు గొరిగె సత్తయ్య, అంతంపేట ఎంపీటీసీ బంతిలాల్ నాయక్ మాజీ వైస్ ఎంపీపీ అవారి శ్రీనివాస్, వివిధ గ్రామ శాఖల అధ్యక్షులు బండారు చంద్రయ్య మండల కృష్ణ హనుమంతు నాయకులు పోరెడ్డి ముత్తిరెడ్డి, చరిపల్లి ఆంజనేయులు పున్న కిషోర్ రమేష్ నేత, పురుషోత్తం, సందీప్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

నాంపల్లి :కేంద్ర ప్రభుత్వం వంట గ్యాస్ ధరలను పెంచడాన్ని నిరసిస్తూ శుక్రవారం నాంపల్లి మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తా నుండి బస్టాండు సెంటర్ వద్దకు ర్యాలీ నిర్వహించి రోడ్డుపై కట్టెలతో వంట చేస్తూ ధర్నా నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నాంపల్లి ఎంపీపీ ఏడుదొడ్ల శ్వేత, జెడ్పీటీసీ ఎలుగోటి వెంకటేశ్వర్‌రెడ్డి, మండల రైతు బంధు కన్వీనర్ ఏడుదొడ్ల రవీందర్ రెడ్డి, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు గుమ్మడపు నరసింహారావు, బీఆర్ఎస్ మండల పార్టీ మహిళా అధ్యక్షురాలు, నాంపల్లి మాజీ ఎంపీటీసీ కోరె ప్రమీల మురళి పలువురు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు ఇట్టం వెంకటరెడ్డి, శీలం జగన్మోహన్‌రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శులు కోరె యాదయ్య, రామాంజనేయులు, సర్పంచులు మునగాల సుధాకర్‌రెడ్డి, నాగులవంచ శ్రీలత, బల్గూరి విష్ణువర్ధన్, ఎంపీటీసీలు అన్నెపాక సరిత కిరణ్, బెక్కం రమేష్, పీఏసీఎస్ డైరెక్టర్లు సపావట్ తౌరియా, బెల్లి సత్తయ్య, ఎదుల రాములు, గాదపాక రమేష్, గౌర్ కిరణ్, ఎదుళ్ళ యాదగిరి, సపావత్ సర్దార్, నగేష్, వివిధ గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు, పార్టీ కార్యకర్తలు, మహిళలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో గ్యాస్ ధరలపై నిరసన



నవతెలంగాణ-మర్రిగూడ

మర్రిగూడ మండలం శివన్నగూడ గ్రామంలోని ఇందిరా నగర్ కాలనీలో శుక్రవారం గ్యాస్, పెట్రోల్, డీజిల్ నిత్యవసర వస్తువుల ధరల పెరుగుదలకు నిరసనగా సీపీఐ(ఎం) నాయకులు, మహిళలు రోడ్డుపై ఖాళీ సిలిండర్లతో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి ఏర్పుల యాదయ్య, మండల కమిటీ సభ్యులు మైల సత్తయ్య, కొమ్ము బిక్షమయ్య, గోల్కొండ రాధమ్మ, ఊరు పక్క సువర్ణ, ఊరి పక్క సత్తెమ్మ, ఊరు పక్క వెంకటయ్య, గిరి అలివేలు, కటికల భారతమ్మ, ఊరి పక్క మారమ్మ, తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగు శిబిరాలను సద్వినియోగించుకోవాలి

- జిల్లా కలెక్టర్ టీ.వినయ్‌కృష్ణారెడ్డి

నవతెలంగాణ-నల్లగొండకలెక్టరేట్



రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న కంటి వెలుగు శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ టీ.వినయ్‌కృష్ణారెడ్డి తెలిపారు. శుక్రవారం నల్లగొండ పట్టణం బొట్టుగూడలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని ఆయన సందర్శించారు. 18 సంవత్సరాలు పైబడి కంటి సమస్యలు ఉన్న వారందరూ శిబిరాలలో కంటి పరీక్షలు నిర్వహించుకోవాలన్నారు. కంటి చూపుకు సరిపోయే రీడింగ్ అద్దాలను అప్పటికప్పుడే ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రీస్క్రిప్షన్ అద్దాలను అందజేస్తున్నట్టు చెప్పారు. కంటి పరీక్షల కోసం వచ్చిన ప్రజలతో క్యాంపు ఏర్పాటు, నిర్వహణ, కంటి వెలుగు పరీక్షల గురించి కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కంటి పరీక్షలు చేసుకున్న వారు క్యాంపు నిర్వహణపై సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డాక్టర్ కొండల్‌రావు, వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

పేదల ఇండ్లు కూల్చిన అధికారులపై చర్యలు తీసుకోవాలి

- ఇంటి నిర్మాణానికి మూడు లక్షలు ఇవ్వాలి
- సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి ఎండీ.సలీం

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



నల్లగొండ పట్టణంలోని 11వ వార్డు మామిళ్లగూడెం ఇందిరమ్మ కాలనీలో పేదల నిర్మించుకున్న బేస్మెంట్‌లను అక్రమంగా కూల్చిన మున్సిపల్, రెవిన్యూ అధికారులపై చర్యలు తీసుకొని నష్టపరిహారం ఇవ్వాలని సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి ఎండీ. సలీం డిమాండ్ చేశారు. శుక్రవారం బాధితులతో కలిసి సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించిన అనంతరం అసిస్టెంట్ కమిషనర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సలీం మాట్లాడుతూ 1994-99 మధ్యలో అప్పటి ఎమ్మెల్యే నంద్యాల నరసింహారెడ్డి ప్రభుత్వం ద్వారా భూమి కొనుగోలు చేయించి పేదలకు పంచాలని అనేక పోరాటాల చేసిన ఫలితంగా 2005 - 2007 సంవత్సరంలో పేదలకు పట్టాల పంపిణీ చేశారని తెలిపారు. ఆ స్థలాలలో ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఇండ్లు నిర్మించుకోలేకపోవడం వలన నేడు ప్రభుత్వం అవి స్వాధీనం చేసుకోవాలనే కుట్రలో భాగంగా పేదల భూములు ఆక్రమించుకోవడానికి చేస్తున్న ప్రయత్నాలను సీపీఐ(ఎం) అడ్డుకుంటుందని హెచ్చరించారు. గత 20 ఏండ్లుగా నల్లగొండ పట్టణంలో నివసిస్తున్న పేదలకు ఒక్క ఇల్లు కూడా ఇవ్వలేని ప్రభుత్వాలు పేదలకు పంపిణీ చేసిన భూములను గుంజుకోవాలని చూడడం సిగ్గుచేటన్నారు. ఈ భూముల స్వాధీనంలో మున్సిపల్ పాలక పక్షం ఎమ్మెల్యే జోక్యం చేసుకొని పేదల పక్షాన నిలబడి వారికి న్యాయం చేయడం కోసం కృషి చేయాలని లేనిపక్షంలో ప్రజాప్రతినిధులకు పేదలే తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ఇందిరమ్మ కాలనీలో బేస్మెంట్లు నిర్మాణం చేసుకుంటున్న పేదల అందరికీ ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం ప్రకటించిన మూడు లక్షల రూపాయల రుణం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో 23వ వార్డు కౌన్సిలర్ ఇంతియాజ్, సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు దండెంపల్లి సత్తయ్య, తుమ్మల పద్మ పట్టణ కమిటీ సభ్యులు అద్దంకి నరసింహ, బాధితులు షాజహాన్, పర్వీన్, అశోక్, అంజయ్య, శివ తదితరులు పాల్గొన్నారు.

చిత్తి కట్టే కోసం వచ్చిన వాహనంకు శిస్తు రాసిన ఆర్టీవో

- అంత్యక్రియలకు ఆటంకం
- మానవత్వం లేకుండా వ్యవహరించిన అధికారిపై చర్యలు తీసుకోవాలి
- ఆర్టీవో తీరుపై మండిపడ్డ మృతుడి కుటుంబ సభ్యులు

నవతెలంగాణ-మునుగోడు

ఎన్నో రకమైన వాహనాలు రవాణా నిబంధనలను ఉల్లంఘించి వేల రూపాయల చాలన్‌లతో పాటు ఎలాంటి వాహన పత్రాలు లేకుండా రవాణా చేస్తున్న వాహనాలను పట్టించుకోకుండా ఆర్టీవో దహన సంస్కరణల కోసం కట్టేను తీసుకెళ్తున్నామని చెప్పినప్పటికీ వినకుండా అంత్యక్రియల నిర్వహించేందుకు ఆటంకం కలిగించే విధంగా కేసులు రాయడం ఇది ఎక్కడి న్యాయం అని సర్వత్ర విమర్శలు వినిపిస్తున్నాయి. రోడ్డు రవాణా అధికారుల తీరు రోజురోజుకు వాహనదారుల వెన్నులో వణుకు పుట్టించే విధంగా ఉంది. శుక్రవారం మండల కేంద్రంలో దహన సంస్కారాలకు కట్టెను తీసుకెళ్లేందుకు కట్టే మిషన్ వద్దకు వచ్చిన వాహనాలను సైతం వదలకుండా చాలన్ వేసిన తీరుతో ప్రజలలో ఆర్టీవో తీరు శవాలపై పేలాలు ఏర్కతినే చందంగా ఉందనే విమర్శలు వినిపిస్తున్నాయి. వివరాల్లోకి వెళితే మండల కేంద్రానికి చెందిన సొల్లేటి పరంధములు గురువారం అనారోగ్యంతో మృతి చెందగా శుక్రవారం అంత్యక్రియలు నిర్వహించేందుకు కుటుంబ సభ్యులు ఏర్పాట్లను చేస్తుండగా దహన సంస్కరణల కోసం కట్టే కోసం కట్టే మిషన్ వద్దకు వచ్చిన ట్రాక్టర్ వద్దకు వచ్చిన ఆర్టీవో రోడ్ టాక్సీ , ఫిట్నెస్ , ఇన్సూరెన్స్ పేపర్లు ఏవి అని డ్రైవర్ ను అడిగి కట్టేతో ఉన్న వాహనంను స్థానిక పోలీస్ స్టేషన్‌కు తరలించారు. దీంతో మృతుడి కుటుంబ సభ్యులు అంత్యక్రియలకు ఆలస్యం అవుతుండడంతో ఆర్టీవో తీరుపై అసంతృప్తి వ్యక్తం చేశారు. దహన సంస్కరణలకు అని చెప్పిన వినకుండా కేసు రాసినంతసేపు వాహనం అక్కడే ఉంచుకోవడం దారుణమని విమర్శించారు. మానవత్వం లేకుండా వ్యవహరించిన ఆర్టీవోపై ఉన్నతాధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని మృతుడి కుటుంబ సభ్యులు డిమాండ్ చేశారు.

ఐదు వాహనాలపై కేసు నమోదు..

మునుగోడు మండల కేంద్రంలో శుక్రవారం ఆర్టీవో పవన్ కుమార్ వాహనాలను తనిఖీ చేయగా రెండు ట్రాక్టర్లు రెండు టిప్పర్లు, ఒక టాటా ఏసీపై కేసు నమోదు చేసి పట్టుబడ్డ వాహనాలను పోలీస్ స్టేషన్‌లో ఉంచారు.

దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

భారత ప్రభుత్వం యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వశాఖ నెహ్రూ యువ కేంద్ర నల్లగొండ వారి ఆధ్వర్యంలో నిర్వహించే యువ సంవాద్ ఇండియా 2, 47 కార్యక్రమానికి యువజన సంఘాలు, మహిళ మండలి, ఎన్జీవోస్, కమ్యూనిటీ ఆధారిత సంఘాల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు నెహ్రూ యువ కేంద్ర జిల్లా యువజన అధికారి ప్రవీణ్ సింగ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తులు ఈనెల 14 వ తేదీలోగా నెహ్రూ యువ కేంద్రం నల్లగొండ జిల్లా కార్యాలయంలో అందజేయాలని కోరారు.

తల్లి పాలే పిల్లలకు ఆరోగ్యం

నవతెలంగాణ-చిట్యాల

తల్లి పాలే పిల్లలకు ఆరోగ్యమని అంగన్‌వాడీ టీచర్ అరుణ తెలిపారు. చిట్యాల మండలం వట్టిమర్తి గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం అన్న ప్రాసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. పిల్లలు పుట్టిన నుండి ఆరు నెలల వరకు కేవలం తల్లి పాలు మాత్రమే ఇవ్వాలని, 7వ నెల నుండి అదనపు ఆహరం ఇవ్వాలని కోరారు. అంగన్ వాడీ కేంద్రంలో అందించే బాలమృతం ఎంతో బలవర్ధకమైందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గర్భిణీలు, తల్లులు తదితరులు పాల్గొన్నారు.

భవిత కేంద్రాన్ని సందర్శించిన జిల్లా ప్రత్యేక విద్యా సమన్వయకర్త

నవతెలంగాణ-చిట్యాలటౌన్



చిట్యాల మున్సిపాలిటీ పరిధిలోని భవిత కేంద్రాన్ని శుక్రవారం జిల్లా ప్రత్యేక విద్యా సమన్వయకర్త వంగూరు వీరయ్య భవిత కేంద్రాన్ని, మండల విద్యా వనరుల కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన ప్రత్యేక విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడుతూ భవిత సేవలు సద్వినియోగం చేసుకోవాలని అనునిత్యం శిక్షణ ఇస్తే దివ్యంగా విద్యార్థులు కూడా ఉన్నత స్థాయికి వస్తారన్నారు. తరువాత ఎంఆర్‌సీకి వెళ్లి ఎంఐఎస్, ఎల్‌డీఏల గురించి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బోయ శ్రీనివాసులు, సరిత, వరలక్ష్మి సీఆర్పీలు జాన్ కిషోర్, ప్రవల్లిక తదితరులు పాల్గొన్నారు.

డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీ నిలిపివేయాలి

- కాంగ్రెస్ ఆధ్వర్యంలో ధర్నా

నవతెలంగాణ-మిర్యాలగూడ

మిర్యాలగూడ పట్టణంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీ డ్రా నిలపాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బత్తుల లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ కౌన్సిలర్లు, నాయకులు మిర్యాలగూడ ఆర్డీవో కార్యాలయం ముట్టడించారు. అనర్హులను సెలెక్ట్ చేశారని, విచారణలో అవకతవకలకు పాల్పడ్డారని ఆరోపిస్తు ప్రభుత్వ వ్యతిరేక నినాదాలు చేశారు. డ్రా తీసేందుకు బయలు దేరుతున్న అధికారులు బయటకు వెళ్లకుండా గేట్లకు అడ్డుగా బైటాయించి నిరసన తెలిపారు. అర్హులకు మాత్రమే డబుల్ ఇండ్లు కేటాయించాలని, లబ్ధిదారుల గుర్తింపుకు రీ వెరిఫికేషన్ చేయాలని డిమాండ్ చేశారు. ఆర్డీవో చెన్నయ్యని తన ఛాంబర్ నుంచి బయటకు వెళ్లకుండా అడ్డుకున్న కాంగ్రెస్ కౌన్సిలర్లు అనర్హులను ఎంపిక చేయడం పట్ల తీవ్రంగా వాదులాడారు. పేదలకు మేము ఏం సమాధానం చెప్పాలని నిలాదీశారు. జాబితాలో ఉన్న పేర్లలో చాలా మంది అనర్హులే ఉన్నారని, లబ్దిదారుల ఎంపిక కోసం చేపట్టిన డ్రాని వాయిదా వేయాలని మూకుమ్మడిగా డిమాండ్ చేశారు. ఆర్డీవో చెన్నయ్య మాట్లాడుతూ జాబితాపై అభ్యంతరాలుంటే సమర్పించాలని, విచారించి అర్హులకు మాత్రమే ఇండ్లు అందిస్తామని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే భాస్కర్‌రావు అక్కడకి చేరుకొని ప్రజా ప్రతినిధుల ప్రమేయం లేకుండా చర్యలు తీసుకోవాలని ఆర్డీవోని ఆదేశించారు.

5 న జిల్లా స్థాయి సంయుక్త సమావేశం

నవతెలంగాణ-మునుగోడు

ఈనెల ఐదున జిల్లా కేంద్రంలోని దొడ్డి కొమరయ్య భవన్‌లో సీఐటీయూ, రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల జిల్లా స్థాయి సంయుక్త సమావేశం నిర్వహిస్తున్నట్టు రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు బండ శ్రీశైలం శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆ సంఘాల మండల అధ్యక్ష, కార్యదర్శులు, జిల్లా కమిటీల సభ్యులు సకాలంలో హాజరుకావాలని కోరారు.

గణితశాస్త్రం మేధస్సుకు పదునుపెట్టే అద్భుత సాధనం

- ఉపకులపతి ఆచార్య గోపాల్‌రెడ్డి

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



గణితశాస్త్రం మన మేధస్సుకు పదునుపెట్టి, సామర్థ్యాలను పెంపొందించే అద్భుత సాధనమని మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య గోపాల్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయంలో గణితశాఖ ఆధ్వర్యంలో మ్యాథమెటికల్ టెక్నిక్స్ అండ్ అప్లికేషన్స్' అంశంపై రెండు రోజుల జాతీయ సెమినార్‌ను ఉపకులపతి ఆచార్య గోపాల్‌రెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య తుమ్మ కృష్ణారావు, ఆచార్య నరసింహారెడ్డి ఆచార్య కిషన్‌లతో కలిసి ప్రారంభించారు. జ్యోతి ప్రజ్వలన అనంతరం సెమినార్ సావనీర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణితం విద్యార్థుల్లో బాల్యం నుండే చురుకుతనం, పరిశీలన, జిజ్ఞాసలను పెంపొందించే సాధనం అన్నారు. పండితుల నుండి పామరుల వరకు, వ్యక్తుల నుండి సమస్త మానవాళి మనుగడకు ఉపయుక్తమైన అసంఖ్యాకమైన అప్లికేషన్స్‌ను గణితశాస్త్రం అందించిందని తెలిపారు. గణిత శాస్త్రంలోని వివిధ సిద్ధాంతాల గురించి వివరించారు. ఆచార్య కిషన్ మాట్లాడుతూ విద్యార్థులు సర్ సీవీ.రామన్ స్ఫూర్తిగా పరిశోధన వైపు దృష్టిసారించాలని సూచించారు. ఆచార్య సుకుమార్ మాట్రిక్స్ ఎనాలసిస్ అండ్ అప్లికేషన్స్ గురించి విద్యార్థులకు వివరించారు. ఆచార్య గిరీష హీట్ ట్రాన్స్ఫర్, ఆచార్య జ్ఞానేశ్వర్ రెడ్డి నానో ఫ్లూయిడ్స్ పై ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం చైర్ పర్సన్ గా సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఆర్ఎస్.అన్నపూర్ణ బుట్టి, ప్రోగ్రాం డైరెక్టర్ డాక్టర్ హైమావతి, అధ్యాపకులు డాక్టర్ ఉపేందర్, డాక్టర్ మద్దిలేటి, డాక్టర్ ఏ.శ్రీనివాస్ డాక్టర్ ఎన్.కిరణ్ కుమార్, రామచంద్రు వివిధ కళాశాలల ప్రిన్సిపాల్‌లు, అధికారులు, రిసర్చ్ స్కాలర్స్, అనుబంధ కళాశాలల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్ స్టేషన్లలో స్టాల్స్‌కు టెండర్ ఆహ్వానం

దేవరకొండ : దేవరకొండ ఆర్టీసీ డిపో పరిధిలోని దేవరకొండ, కొండ మల్లేపల్లి ,మాల్ ,చందంపేట బస్ స్టేషన్లలో ఖాళీగా ఉన్న వివిధ రకాల స్టాల్స్‌కు టెండర్లను ఆహ్వానిస్తున్నట్లు డిపో మేనేజర్ రాజీవ్ ప్రేమ్‌కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. దేవరకొండ బస్ స్టేషన్‌లో 8, కొండ మల్లేపల్లి కొత్త బస్‌స్టేషన్లలో 3, పాత బస్ స్టేషన్‌లో 13, మాల్ బస్ స్టేషన్‌లో 3, చందంపేట బస్ స్టేషన్లలో 2 చొప్పున ఉన్నట్లు తెలిపారు. ఈనెల 16 వరకు దేవరకొండ డిపోలో దరఖాస్తు ఫారం పొంది, టెండర్లో పాల్గొనాలని కోరారు. ఈనెల 17న టెండర్ నిర్వహణ ఉంటుందని తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పూర్తి వివరాల కోసం డిపోలో సంప్రదించాలని సూచించారు.

గంజాయి అక్రమ రవాణా చేస్తున్న వ్యక్తి అరెస్ట్

- 84 కేజీల గంజాయి స్వాధీనం
- వివరాలు వెల్లడించిన ఎస్పీ కే.అపూర్వరావు

నవతెలంగాణ-నల్లగొండ



తెలంగాణ రాష్ట్ర డీజీపీ ఆదేశాల మేరకు, మాదకద్రవ్యాల నిర్మూలనే లక్ష్యంగా గంజాయి అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపడంతో పాటు నిరంతర నిఘా ఉంటుందని జిల్లా ఎస్పీ అపూర్వరావు అన్నారు. శుక్రవారం జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె నిందితుల వివరాలను వెల్లడించారు. నకిరెకల్ పోలీసులు విశ్వసనీయ సమాచారంతో శుక్రవారం ఉదయం సుమారు 8 గంటల సమయంలో నకిరేకల్ మండలంలోని తాటికల్ గ్రామ సివారులో గల గడ్డివాము వద్ద ఇద్దరు వ్యక్తులు అనుమానస్పదంగా ఉన్నారని, నమ్మదగిన సమాచారం మేరకు, నకిరేకల్ ఎస్ఐ కే.రంగారెడ్డి సిబ్బందితో కలిసి నిందితులను పట్టుకునే క్రమంలో ఇద్దరిలో ఒక వ్యక్తి పారిపోగ, ఒక వ్యక్తిని పట్టుకుని విచారించారు. కొండ తేజ్ కుమార్ వృత్తి డ్రైవరు, రామచంద్రపురం గ్రామం, అశ్వాపురం మండలం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అని తెలిపారు. తను వేరే వ్యక్తి కలసి సులభంగా డబ్బులు సంపాదించే ఉద్దేశ్యంతో ఇద్దరు కలిసి రత్నంపేట, నర్సిపట్నం, విశాఖపట్నం జిల్లాకు చెందిన శ్రీనివాస్ వద్ద కేజీ రూ.5వేలు రేటుతో 4లక్షల20 వేలు చెల్లించి 42 ప్యాకెట్లు కొనుగోలు చేసినట్టు తెలిపారు. కొనుగోలు చేసి, హైద్రాబాద్‌లో అమ్ముటకు తీసుకొని వచ్చి కొనుగోలుదారు అందుబాటులో లేనందున మూడు రోజుల క్రితం తాటికల్ గ్రామ శివారులో గడ్డివాములో దాచిపెట్టి హైద్రాబాద్‌కి తీసుకెళ్లి అక్కడ కావలిసిన వారికి ఎక్కువ ధరకు అమ్ముకొనుటకు గడ్డివాము దగ్గరకి రాగా నిందితున్ని పోలీసులు పట్టుకున్నట్టు తెలిపారు. ఈ కేసు ఛేదించిన నల్లగొండ డీఎస్పీ నరసింహారెడ్డి పర్యవేక్షణలో శాలిగౌరారం సీఐ రాగవరావు, ఎస్ఐ రంగారెడ్డి, పీసీ వెంకటేశ్వర్లు, మధుకర్, రమేష్ సిబ్బందిని ఎస్పీ అభినందించారు.

సదస్సును జయప్రదం చేయండి



నవతెలంగాణ-చిట్యాల

మార్చి 14న నల్లగొండ జిల్లా దొడ్డి కొమరయ్య భవన్‌లో నిర్వహించే గొర్రెలు, మేకల పెంపకం దారుల సంఘం జిల్లా సదస్సులో గొర్రెల కాపరులు పెద్ద ఎత్తున పాల్గొని సదస్సును జయప్రదం చేయాలని జీఎంపీఎస్ జిల్లా కార్యదర్శి అవిశెట్టి శంకరయ్య పిలుపు నిచ్చారు. శుక్రవారం చిట్యాల మండలంలో పిట్టంపల్లి గ్రామంలో సదస్సును జయప్రదం చేయాలని కోరుతూ కరపత్రాలు పంపిణీ చేసిన అనంతరం ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మునుగోడులో పంపిణీ చేస్తున్న విధంగా జిల్లాలో పెండింగ్‌లో ఉన్న గొర్రెల కాపరులు అందరికీ రెండో విడత గొర్రెల పంపిణీ చేపట్టాలని డిమాండ్ చేశారు. 2017లో ప్రారంభమైన గొర్రెల పంపిణీ పథకం రెండు సంవత్సరాల్లో రెండు విడతలుగా పూర్తి చేస్తామని చెప్పి నేటి వరకు పూర్తి చేయకపోవడం వల్ల అనేకమంది లబ్దిదారులు డీడీలు తీసి ఆర్థికంగా నష్టపోయారన్నారు. నిరుద్యోగ యువకులకు గొర్రెల ఫారాలు ఏర్పాటు చేసుకోవడానికి ఎన్ఎల్ఎస్ఎం పథకం ద్వారా సబ్సిడీ రుణాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జీఎంపీఎస్ జిల్లా కమిటీ సభ్యులు మెట్టు నరసింహ, పిట్టంపల్లి గ్రామ ఉపసర్పంచ్ మెట్టు పరమేష్, సంఘం నాయకులు మెట్టు చంద్రయ్య, అందే చందు, మెట్టు నాగరాజు , మెట్టు యాదమ్మ, బూడిద రాములమ్మ, మెట్టు స్వరూప, యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.


కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్‌మెంట్ డీన్‌గా ఆచార్య సరిత

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



స్వయం ప్రతిపత్తి దిశగా మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం తొలి అడుగు, తమ స్వంత అధికారిని డీన్‌గా నియమించడం. సంబంధిత నియామక పత్రాన్ని ఉపకులపతి ఆచార్య గోపాల్‌రెడ్డి తమ కార్యాలయంలో ఆచార్య బీ.సరితకు శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేగంగా మారుతున్న వ్యాపార సరళి, పద్ధతులను క్షుణ్ణంగా అధ్యయనం చేసి ఆకలింపు చేసుకొని ఇండస్ట్రీకి అనుసంధానం చేసి మెరుగైన ఉపాధి కల్పనకు ప్రణాళికలు రచించాలని సూచించారు. ఆచార్య సరిత గతంలో కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్మెంట్ కళాశాల ప్రిన్సిపాల్‌గా, బీఓఎస్‌గా, సేవలందించారు. డీన్ గా సంబంధిత సబ్జెక్టులలో పరిశోధనలు, సిలబస్ రూపకల్పనలు, కొత్త కోర్సుల రూపకల్పనలు వంటి అంశాల పర్యవేక్షణ , నియంత్రణ అధికారిగా వ్యవహరించనున్నారు. తమ సహ అధ్యాపకురాలికి గౌరవం లభించడం పట్ల రిజిస్టర్ ఆచార్య తుమ్మా కృష్ణారావు, ప్రిన్సిపాల్ డాక్టర్ ఆకుల రవి, ఇతర అధికారులు, అధ్యాపకులు ఆమెను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఓఎస్‌డీ ఆచార్య అల్వాల రవి, పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ మిర్యాల రమేష్, డెవలప్మెంట్ ఆఫీసర్ డాక్టర్ మారం వెంకట రమణారెడ్డి, సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఆర్ఎస్.అన్నపూర్ణ బుట్టి పాల్గొన్నారు.

అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సూర్యాపేట
శనివారం 04 మార్చి 2023



కంటి వెలుగులను ఉపయోగించుకోవాలి

నవతెలంగాణ-మఠంపల్లి



కంటివెలుగు కార్యక్రమం ప్రతి ఒక్కరు ఉపయోగించుకోవాలని హనుమంతులగూడెం సర్పంచ్ బారెడ్డి రజిత సీతారామరెడ్డి అన్నారు. శుక్రవారం గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమాన్నీ సర్పంచ్ ప్రారంభించి మాట్లాడారు. గ్రామంలో ఉన్న అందరూ పరీక్షలు చేసుకోవాలన్నారు. అవసరమైన వారికి అద్దాలు ఉచితంగా ఇస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కంటి వెలుగు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను సన్మానించిన నూతన మార్కెట్ కమిటీ

నవతెలంగాణ-హుజూర్‌నగర్



హుజూర్‌నగర్ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గం శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే సైదిరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించింది. మాజీ మున్సిపల్ చైర్మెన్ దొంతగాని శ్రీనివాస్‌గౌడ్ తల్లి దొంతగాని లక్ష్మమ్మను మార్కెట్ కమిటీ చైర్మెన్‌గా నియమించినందుకు మాజీ మున్సిపల్ చైర్మెన్ దొంతగాని శ్రీనివాస్‌గౌడ్ ఎమ్మెల్యే సైదిరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ మూడం రామలింగారెడ్డి, డైరెక్టర్లు, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

గ్యాస్ ధరలను వెంటనే ఉపసంహరించుకోవాలి



సూర్యాపేటరూరల్

నవతెలంగాణ- సూర్యాపేటరూరల్

కేంద్ర ప్రభుత్వం పెంచిన వంట గ్యాస్ ధరను వెంటనే ఉపసంహరించుకోవాలని ఐద్వా జిల్లా కార్యదర్శి మేకనబోయిన సైదమ్మ అన్నారు. సూర్యాపేట మున్సిపాలిటీ పరిధిలోని 11 వ



గరిడేపల్లి

వార్డు రాయినిగూడెం గ్రామంలో గ్యాస్ ధరను తగ్గించాలని కట్టెల పొయ్యిపై వంట చేసి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ...ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నిత్యావసర ధరలను పెంచుతూ సామాన్య ప్రజల నడ్డి విరుస్తుందని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో నల్లమేకల ఉప్పమ్మ, జ్యోతి, రమణ, లక్ష్మమ్మ, పుల్లమ్మ, పద్మ,పున్నమ్మ,తదితరులు పాల్గొన్నారు.

మునగాల : పెంచిన గ్యాస్ ధరలను వెంటనే ఉప సంహరించుకోవాలని కోరుతూ సీపీఐ(ఎం) మండల కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం ధర్నా రస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బుర్రి శ్రీరాములు, మేదర మెట్ల వెంకటేశ్వరరావు మాట్లాడారు. ఈ ధర్నా కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు దేవరం వెంకటరెడ్డి, పార్టీ మండల కార్యదర్శి చందా చంద్రయ్య, మండల కార్య దర్శి వర్గ సభ్యులు బచ్చలకూర స్వరాజ్యం, షేక్ సైదా,దేశి రెడ్డి స్టాలిన్‌రెడ్డి, ఆరెరామ కృష్ణారెడ్డి, మండవ వెంకటాద్రి, బట్టు నాగయ్య, అనంత గురువయ్య, బోనాల మంగయ్య, మల్లారెడ్డి, శేఖర్‌రెడ్డి, నందిగామ సైదులు, వెంకన్న, మల్లయ్య, పాల్గొన్నారు.

గరిడేపల్లి : పెంచిన గ్యాస్ ధరలు తగ్గించాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి షేక్ యాకుబ్ డిమాండ్ చేశారు. మండల పరిధిలోని అబ్బిరెడ్డిగూడెం గ్రామంలో ఆ పార్టీ ఆధ్వర్యంలో శు



మునగాల

క్రవారం నిర్వహించిన ధర్నాలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పెంటయ్య, రాంబాబు, అహ్మద్, జోజి, రాము, అరవిందు, మహిళలు ఉప్పమ్మ సాలమ్మ సునీత, ఎల్లమ్మ ప్రమీల, ఫాతిమా, తదితరులు పాల్గొన్నారు.

హుజూర్‌నగర్ : కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని సీపీఐ ఆధ్వర్యంలో స్థానిక ఇందిరా సెంటర్‌లో శుక్రవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఎల్లావుల రాములు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పాలకురిబాబు కంబాల శ్రీనివాస్, మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి దేవారం మల్లేశ్వరి, పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి జడ శ్రీనివాస్ , కొప్పోజు సూర్యనారాయణ, దంతగాని సత్యనారాయణ, వీరబాబు, జక్కుల రమేష్, సత్యవతి సోమగాని వెంకన్న, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

హుజూర్‌నగర్‌రూరల్ : హుజూర్‌నగర్ పట్టణంలోని 10వ వార్డులోని దుగ్గి అన్నపూర్ణ ఇందిరాల సురేఖ ఆధ్వర్యంలో శుక్రవారం గ్యాస్ ధరల పెంపుకు నిరసన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్ని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఇందిరాల పుల్లమ్మ, సావిత్రమ్మ, అమరబోయిన వెంకటమ్మ, పచ్చిపాల వెంకట్రాములు, దేవరం భద్రమ్మ దుగ్గి వెంకటమ్మ రేణుక, కల్పన,



నూతనకల్

కామ్మ, హుస్సేనమ్మ, ఇందిరాల కలావతి, కుమారి, వెంకటయ్య, విజయలక్ష్మీ, గూడెపు ప్రభావతి, దుర్గమఁ, ప్రియాంక, సైదమ్మ పాల్గొన్నారు.

నూతనకల్ : పెంచిన గ్యాస్ సిలిండర్ ధరలను వెంటనే తగ్గించాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కందాల శంకర్ రెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలో కట్టెల పొయ్యి మీద వంట చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాని మోడీ అధికారంలోకి రాకముందు 400 రూపాయలు ఉన్న గ్యాస్ ధరలు



హుజూర్‌నగర్

ప్రస్తుతం 1155 వరకు పెంచారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల నాయకులు బత్తుల జనార్ధన్ గౌడ్ గజ్జల శ్రీనివాస్ రెడ్డి ఎర్ర ఉపాల్ రెడ్డి దాసరి రవి బాత్కాలింగయ్య సాయి రెడ్డి వీరారెడ్డి ఉప్పల పరమేష్ బాలగాని సోమయ్య బాణాల విజయ రెడ్డి శివారెడ్డి బొత్స శీను మండడి చంద్రారెడ్డి కోసు జీవన్ కోకట్ల మహేష్ పాల్గొన్నారు.

6న కార్మిక, కర్షక జిల్లా సదస్సును జయప్రదం చేయండి

నవతెలంగాణ-సూర్యాపేట



ఈ నెల 6న జిల్లా కేంద్రంలోని మల్లు వెంకట నరసింహారెడ్డి భవన్‌లో జరిగే కార్మిక, కర్షక జిల్లా సదస్సును జయప్రదం చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు బుర్రి శ్రీరాములు, సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నెమ్మది వెంకటేశ్వర్లు, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టి పెళ్లి సైదులు పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక ఎంవిఎన్ భవన్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రధానమంత్రి అయిన తర్వాత దేశంలో ఉన్న సంపద మొత్తం అంబానీ, ఆదానీలకు కట్టబెడుతూ కార్మికులు, కర్షకులపై మోయలేని భారం మోపుతున్నారని విమర్శించారు. కార్మిక చట్టాలను మార్చివేస్తూ నాలుగు కోడ్‌లు విభజించి కార్మికుల ప్రయోజనాలకు నష్టం కలిగించే చర్యలకు పాల్పడుతున్నారని పేర్కొన్నారు. దేశానికి సంపదను సృష్టిస్తున్న కార్మిక వర్గానికి కనీస వేతనం రావడం లేదన్నారు.దేశానికి తిండిబెట్టే రైతన్న తాను పండించిన పంటకు గిట్టుబాటు ధర రాక అన్న మో రామచంద్ర అని ఏడుస్తున్న పండించిన పంటకు కనీసం మద్దతు ధర కల్పించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయ కార్మికుల వలసలను నివారించేందుకు వామపక్షాల పోరాట ఫలితంగా వచ్చిన ఉపాధి హామీ చట్టాన్ని రోజురోజుకు నరేంద్ర మోడీ ప్రభుత్వం నిర్వీర్యం చేస్తూ బడ్జెట్ ను కుదిస్తూ కూలీల నోట్లో మట్టి కొడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. పెరిగిన ధరలకనుగుణంగా ఉపాధి కూలీల వేతనాలను పెంచాలని డిమాండ్ చేశారు. ఈ సదస్సుకు తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి టి.సాగర్ ముఖ్య అతిథిగా హాజరవుతున్నారని తెలిపారు. ఈ సమావేశంలోసీఐటీయూ జిల్లా అధ్యక్షులు రాంబాబు, జిల్లా నాయకులు రణపంగా కృష్ణ పాల్గొన్నారు.

క్రీడాకారులకు టోర్నమెంట్లు ఎంతో దోహదపడతాయి

నవతెలంగాణ-కోదాడరూరల్



గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న కబడ్డీ క్రీడాకారులు తమ ప్రతిభను మెరుగు పరుచు కునేందు టోర్న మెంటులు ఎంతో దోహదపడుతాయని జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి నామ నరసింహారావు అన్నారు. శుక్రవారం మండలంలోని తొగర్రాయి గ్రామంలో ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో వేణుగోపాలస్వామి జాతర సందర్భంగా నిర్వహిస్తున్న రాష్ట్ర స్థాయి గ్రామీణ కబడ్డీ పోటీలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. క్రీడాకారులు కబడ్డీ క్రీడలో నైపుణ్యం పెంచుకొని రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లో రాణించాలన్నారు. క్రీడాలను శాంతియుతంగా నిర్వహించుకోవాలన్నారు. క్రీడ ప్రోత్సహిస్తున్న గ్రామ పెద్దలకు, దాతలకు టోర్నమెంట్ నిర్వహిస్తున్న ఫ్రెండ్స్ యూత్ సభ్యులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి దొంగల లక్ష్మీ నారాయణ, లిక్కి వెంకటయ్య, గుండపనేని ప్రభాకర్, అమరబోయిన శ్రీను, పూసపాటి రామారావు, ఫ్రెండ్స్ యూత్ సభ్యులు శ్రీనివాస్‌రెడ్డి, రాంబాబు, సాయి, ఉపేంద్ర, గోపి, మహేష్, సైదులు, పాల్గొన్నారు.

ఇండ్ల పట్టాలు పంపిణీ



నవతెలంగాణ-హుజూర్‌నగర్

హుజూర్‌నగర్ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం 9 మందికి పేదలకు జీవో 58 ప్రకారం వచ్చిన ఇండ్ల పట్టాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసీఆర్ పేదలందరికీ ఇండ్ల స్థలాల ఇవ్వాలనే కృత నిశ్చయంతో ఉన్నట్లు తెలిపారు. 2014 జూన్ రెండు కంటే ముందు ఉన్న నిజమైన లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలను పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో వెంకరెడ్డి , జెడ్పీటీసీ కొప్పుల సైదిరెడ్డి, స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

వందశాతం ఉత్తీర్ణత సాధించాలి

ఎంపీపీ గూడెపు శ్రీనివాస్

నవతెలంగాణ-హుజూర్‌నగర్



విద్యార్థులు వందశాతం ఉత్తీర్ణత సాధించాలని ఎంపీపీ గూడెపు శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని ఎస్ఎస్‌పీ క్యాంపులో ఉన్న జిల్లా పరిషత్ హై స్కూల్‌లో రాష్ట్ర ప్రభుత్వం పదవ తరగతి విద్యార్థులకు సరఫరా చేసిన నూతన అభ్యాసిక దీపికలను ఎంపీపీ గూడెపు శ్రీనివాస్, ఎంఈవో భూక్య సైదానాయక్‌తో కలిసి విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయులతో ఎంపీపీ సమీక్ష సమావేశం నిర్వహించి వారికి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమాలు ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయుడు వేముల శ్రీనివాస్, బేబీ, రాణి, వెంకటేశ్వర్లు, అన్నపూర్ణ, పతంజలి శాస్త్రి, జయమ్మ, సమీ, సునీల్, భవాని, సీఆర్‌పీ సైదులు, నాగ లత, లక్ష్మీనరసయ్య తదితరులు పాల్గొన్నారు.

కస్తూరి ఫౌండేషన్ సేవలు అభినందనీయం

నవతెలంగాణ-మఠంపల్లి



కస్తూరి ఫౌండేషన్ సేవలు అభినందనీయమని మండల వైద్యాధికారి పాన్ గోత్ చత్రునాయక్ అన్నారు. శుక్రవారం మండలకేంద్రంలోని ఉన్నత మఠంపల్లి పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు 15 మందికి కస్తూరి ఫౌండేషన్ చైర్మెన్, కస్తూరి శ్రీచరణ్ సహకారంతో స్టడీ మెటీరియల్, మాదిరి ప్రశ్నాపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విద్యాధికారి మాట్లాడుతూ కస్తూరి ఫౌండేషన్ గత ఏడు సంవత్సరాలుగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అనేక ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన కోసం, విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం కృషి చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో కస్తూరి ఫౌండేషన్ సభ్యులు గుడిపాటి కోటయ్య, ఎలకపల్లి మహేష్, నవీన్, పాఠశాల ఇన్‌చార్జీ ప్రధానోపాధ్యాయులు శ్రీరామకృష్ణ, ఉపాధ్యాయులు నరసింహారావు, అమలారాణి, వీరస్వామి, సీతారాంరెడ్డి, విజయలక్ష్మి, శంకర్‌నాయక్, సరిత తదితరులు పాల్గొన్నారు.

గరిడేపల్లి :కస్తూరి ఫౌండేషన్ సేవలు అభినందనీయమని ఎంఈఓ పానుగోతు చత్రు నాయక్ అన్నారు. మండల కేంద్రంలోని మరియు మండల పరిధిలోని గడ్డిపల్లి గ్రామంలోని జెడ్పీ పాఠశాలల్లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఫౌండేషన్ ద్వారా ఫౌండేషన్ చైర్మన్ కస్తూరి శ్రీ చరణ్ అందచేసిన స్టడీ మెటీరియల్ మరియు మాదిరి ప్రశ్నాపత్రాలను శుక్రవారం ఆయన విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చత్రు నాయక్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు గుడిపాటి కోటయ్య, ఎలకపల్లి మహేష్, నవీన్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు యం సువర్ణ, కనకయ్య ఉపాధ్యాయులు వీరబాబు, కృష్ణయ్య, చిన్నప్ప, తదితరులు పాల్గొన్నారు.

నిరుపేదల నడ్డి విరిచే విధంగా బీజేపీ సంస్కరణలు

- ఎంపీ బడుగుల, ఎమ్మెల్యే బొల్లం



కోదాడరూరల్

నవతెలంగాణ-కోదాడరూరల్

నిరుపేదల నడ్డి విరిచే విధంగా బీజేపీ సంస్కరణలు చేపట్టిందని ఎంపీ బడుగుల లింగయ్యయాదవ్, శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. శుక్రవారం సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్‌ల పిలుపు మేరకు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలకు నిరసనగా పట్టణంలో రంగా థియేటర్ సెంటర్‌లో మహా ధర్నా గ్యాస్ సిలిండర్‌లతో నల్ల జెండాలతో భారీ నిరసన నిర్వహించారు. ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ మహాధర్నకు నల్ల దుస్తులతో గ్యాస్ సిలిండర్ మోసుకుంటూ కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను అర్థమయ్యే విధంగా మహా ధర్నాకు చేరుకున్నారు. అనంతరం నరేంద్ర మోడీ దిష్టిబొమ్మ



తిరుమలగిరి

దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...మోడీ పాలనలో ఏ వర్గం కూడా సంతోషంగా లేదన్నారు. అసత్య ప్రచారాలతో బీజేపీ ప్రభుత్వం పబ్బం గడుపుతుందని తెలిపారు. ఆర్థికంగా ఎదుగుతున్న రాష్ట్రాలపై బీజేపీ ప్రభుత్వం వివక్ష చూపుతుందని తెలిపారు. బీజేపీ రహిత రాష్ట్రాలు అభివృద్ధిలో ముందున్నాయన్నారు. మోడీ పాలనలో దేశం అభివృద్ధిలో వెనకకు వెళ్తోందని చెప్పారు. పేదోళ్ళ కడుపుకొడుతున్న బీజేపీకి భంగపాటు తప్పదని హెచ్చరించారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశానికి తాకాయని ఆవేదన వ్యక్తం చేశారు. అదానీ అంబానీలే మోడీ పాలనలో బాగుపడ్డారు. నిరుపేదల నడ్డి విరిచే సంస్కరణలు బీజేపీ తీసుకొస్తోందని తెలిపారు. బీజేపీ ప్రభుత్వాన్ని నిలదీస్తాం.. ధరలు దిగొచ్చే వరకు పోరాటం చేద్దామన్నారు. ఒకవైపు ఉజ్వల స్కీం పేరుతో మాయమాటలు చెప్పిన బీజేపీ ప్రభుత్వం ఈరోజు భారీగాసిలిండర్ ధరలను పెంచుతున్నది. వారిని సిలిండర్‌కు దూరం చేస్తున్నదని విమర్శించారు. ఉజ్వల స్కీం లో ప్రధానమంత్రి మోడీ చేతుల మీదుగా లబ్ధి పొందిన మొదటి మహిళా సైతం ఈరోజు సిలిండర్‌ను కొనలేక కట్టెల పొయ్యిపై వంట చేస్తున్నదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ ముఖ్య నాయకులు, ఎంపీపీలు, జెడ్పీటీసీలు, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు, సర్పంచులు, ఎంపీటీసీలు, పట్టణ కౌన్సిలర్లు, సొసైటీ చైర్మెన్లు, మున్సిపల్ కౌన్సిలర్లు, రైతు సంఘాల నాయకులు, మహిళా సంఘాల నాయకులు, బీఆర్ఎస్ నాయకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



హుజూర్‌నగర్

హుజూర్‌నగర్ : పెంచిన వంట గ్యాస్, నిత్యవసర సరుకులకు వ్యతిరేకంగా ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సైదిరెడ్డి మాట్లాడారు. కేంద్రంలో మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల వల్ల అచ్చేదిన్నె నహిచచ్చేదిన్ ఆయా అన్నారు. వాళ్ళ జీవితాలను ఇబ్బంది చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ కొప్పుల సైదిరెడ్డి, మున్సిపల్ చైర్మెన్ గెల్లి అర్చన రవి, వైస్ చైర్మెన్ జక్కుల నాగేశ్వరరావు, పార్టీ పట్టణ అధ్యక్షుడు చిట్యాల అమర్నాథరెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మెన్ దొంతగాని శ్రీనివాస్, మఠంపల్లి ఎంపీపీ పార్వతీ కొండ నాయక్, మండల అధ్యక్షుడు ఇరుగు పిచ్చయ్య మాజీ ఎంపీపీ నర్సింగ్ వెంకటేశ్వర్లు మహిళా అధ్యక్షురాలు దొంతి రెడ్డి పద్మ, గుండా పని కుమారి, శిల్ప శ్రీనివాస్, పిచ్చయ్య చెవుల కవిత, వార్డ్ కౌన్సిలర్లు, సర్పంచులు ఎంపీటీసీలు, తదితరులు పాల్గొన్నారు.

తిరుమలగిరి : కేంద్ర బీజేపీ ప్రభుత్వం పెంచిన వంట గ్యాస్



తుంగతుర్తి

ధరలను నిరసిస్తూ బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ మహిళలు, ప్రజా ప్రతినిధులు, పార్టీ శ్రేణులు నాయకులు లతో కలిసి మండల కేంద్రంలో మార్కెట్ యార్డ్ నుండి చౌరస్తా వరకు మహిళలతో కలిసి భారీ నిరసన ర్యాలీ నిర్వహించి మహాధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రజల సమస్యల పరిష్కారానికి బదులు ప్రజలపై నానాభారాలు మోపుతోందన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న మోడీ ప్రభుత్వం గ్యాస్, పెట్రోల్ డీజిల్ నిత్యవసర వస్తువుల ధరలు పెంచి పేద మధ్య తరగతి ప్రజల నడ్డి విరుస్తుందని మండిపడ్డారు. గ్యాస్ ధరలను తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు సంకేపల్లి రఘునందన్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ పోతరాజు రజిని రాజశేఖర్, మార్కెట్ చైర్మన్ కొమ్మినేని స్రవంతి సతీష్ కుమార్, ఎంపీపీ స్నేహలత జెడ్పిటిసి దూపతి అంజలి రవీందర్, మాజీ ఎంపీపీ కొమ్మినేని సతీష్, పట్టణ అధ్యక్షులు యాదగిరి, మండల ఉపాధ్యక్షులు కందుకూరి లక్ష్మయ్య, మరియు కౌన్సిలర్లు, నాయకులు ప్రజాప్రతినిధులు, సర్పంచులు, ఎంపీటీసీలు, గ్రామ శాఖ అధ్యక్షులు తదితర మహిళలు పాల్గొన్నారు.

నేరేడుచర్ల : కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పెంచిన వంటగ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం గ్యాస్ ధరలు పెంపుకు నిరసనగా శుక్రవారం నేరేడుచర్ల పట్టణ అధ్యక్షురాలు చల్ల శ్రీలత రెడ్డి అధ్వర్యంలో నేరేడుచర్ల పాలక వీడు,గరిడేపల్లి, మండలాల ముఖ్య నాయకులు నిరసన కార్యక్రమంలో పాల్గొన్న ప్రధాని మోడీ దిష్టి బొమ్మను దహనం



నేరేడుచర్ల

చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోడీ దేశాన్ని అప్పుల పాలు చేసి సామాన్య ప్రజల నెత్తిపై లక్షల అప్పులు వేశారన్నారు. కేసీఆర్ త్వరలో ప్రధానమంత్రి అయి బీజేపీ అవినీతిని బయటపెడతారన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ చైర్మన్ జయబాబు,నేరేడుచర్ల,పాలక వీడు,గరిడేపల్లి, బిఆర్ఎస్ పార్టీ మండలాల అధ్యక్షులు,అరిబండి సురేష్ బాబు, కృష్ణపాటి అంజి రెడ్డి,గూగులోత్ కృష్ణ నాయక్, నేరేడుచర్ల ఎంపీపీ జ్యోతి,జెడ్పీటీసీ రాపోలు నరసయ్య,గరిడేపల్లి ఎంపీపీ సుజాత, శైలజా, బిఆర్ఎస్ నాయకులు నాగండ్ల శ్రీధర్,రమేష్ బాబు, గ్రంధాలయ చైర్మన్ గుర్రం మార్కండేయ,చిత్తలూరి సైదులు, సింగల్ విండో చైర్మన్లు అనంత శ్రీనివాస్ గౌడ్, ఎర్రడ్ల సత్యనారాయణ రెడ్డి,పలు గ్రామాల సర్పంచలు,ఎంపీటీసీలు,గ్రామ శాఖ అధ్యక్షులు,మహిళా నాయకులు,అనుబంధ సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

తుంగతుర్తి : పెంచిన గ్యాస్ సిలిండర్ ధరలను వెంటనే తగ్గించాలని సూర్యాపేట జడ్పీ చైర్ పర్సన్ దీపిక యుగంధర్ రావు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.బీఆర్ఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం మండల కేంద్రంలో మహిళలతో కలిసి భారీ నిరసన కార్యక్రమం చేపట్టి మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం బడా పెట్టుబడిదారులకు కొమ్ముకాస్తూ పేద ప్రజలపై అనేక పనుల భారం మోపుతుందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో రైతుబంధు సమితి అధ్యక్షులు రజాక్, నూతనకల్ జడ్పిటిసి దామోదర్ రెడ్డి,ఎంపీపీ గుండగాని కవిత రాములు గౌడ్,డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు,పులుసు యాదగిరి,మండల అధ్యక్షులు తాటికొండ సీతయ్య, సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు నల్లు రామచంద్రారెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు పార్టీ కార్యకర్తలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీల హక్కుల కోసం నిరంతరం పోరాటం

- అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్ నూతన కమిటీ ఎన్నిక

నవతెలంగాణ- తుంగతుర్తి





అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్ హక్కుల కోసం నిరంతరం పోరాడేది బీఆర్‌టీయూ నేనని ఆ సంఘం నియోజకవర్గ అధ్యక్షులు గౌడిచర్ల సత్యనారాయణ అన్నారు.శుక్రవారం తుంగతుర్తి ప్రాజెక్టు పరిధి నూతన కమిటీలను ఎంపిక చేసి మాట్లాడారు.ఈ కమిటీకి గౌరవాధ్యక్షులుగా గౌడిచర్ల సత్యనారాయణ,అధ్యక్షురాలుగా పోడిశెట్టి స్వరూపారాణి, ప్రధాన కార్యదర్శిగా కుంచాల మంగమ్మ, ఉపాధ్యక్షురాలుగా జీడి రాధ,వసంత,విజయలక్ష్మి, సహాయ కార్యదర్శిగా రమ, ఇతర కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా అధ్యక్షురాలు స్వరూప రాణి మాట్లాడుతూ అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్ సమస్యల పరిష్కారం కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తానన్నారు.తన మీద నమ్మకంతో అధ్యక్షురాలుగా నియమించినందుకు ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.జిల్లా అధ్యక్షురాలు తాటిపాముల నాగలక్ష్మి, వర్కింగ్ ప్రెసిడెంట్ సుజాత ఆధ్వర్యంలో ఈ కమిటీకి ఎన్నిక జరిగినట్లు తెలిపారు.

పెండింగ్‌లో ఉన్న వేతన సవరణను చేపట్టాలి

- విద్యుత్ ఉద్యోగ సంఘాల జిల్లా జేఏసీ చైర్మన్ నేతకాని వెంకన్న

నవ తెలంగాణ-సూర్యాపేట

పెండింగ్ లో ఉన్న వేతన సవరణ తో పాటు విద్యుత్ ఉద్యోగుల ఆర్టిజన్ కార్మికుల సమస్యలను విద్యుత్ ఉద్యోగ సంఘాల జేఏసీ చైర్మెన్ నేతకాని వెంకన్న డిమాండ్ చేశారు.శుక్రవారం స్థానిక విద్యుత్ డివిజన్ కార్యాలయం ఎదుట మూడవ రోజు బోజన విరామ సమయం లో నిర్వహించిన నిరసన ధర్నా కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఈపీఎఫ్ టు జీపిఎఫ్ ఆర్టిజన్ సమస్యలు అందరికీ పెన్షన్స్ సౌకర్యం అన్ లిమిటెడ్ మెడికల్ సదుపాయం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా యస్ ఈ సిహెచ్ పాల్ రాజ్,డీఈఈ లు రాజ శేఖర్, దాలి నాయుడు,జిల్లా కన్వీనర్ సురేష్, కో కన్వీనర్ దశరథ రెడ్డి, వైస్ చైర్మన్ ఎల్ శ్రీనివాస్, డివిజన్ చైర్మన్ అబ్దుల్ రషీద్, యాదగిరి నాయుడు, దయాకర్ రెడ్డి, వెంకన్న, వెంకట నారాయణ, శ్రీనివాస్, రమేష్, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

వచ్చే ఎన్నికల్లో తగిన బుద్ధిచెబుతాం

- టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిపటేల్

రమేష్ రెడ్డి

నవతెలంగాణ -ఆత్మకూరు ఎస్



అధికారం కోసం అబద్ధాలాడిన కేసీఆర్ కుటుంబానికి వచ్చే ఎన్నికలలో తగిన బుద్ధి చెప్తాతమని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిపటేల్ రమేష్ రెడ్డి అన్నారు.శుక్రవారం మహా పాదయాత్ర లో భాగంగా 19వ రోజు తుమ్మల పెన్పహాడ్ బొట్య తండా, పొట్టి సూర్య తండా లలో పాదయాత్ర కొనసాగింది. పాదయాత్ర కు హాజరైన ప్రజానీకాన్ని ఉద్దేశించి రమేష్ రెడ్డి ప్రసంగించారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా మాయమాటలు చెబుతూ ప్రజలను మోసం చేస్తున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గోపాల్ రెడ్డి, రమణారెడ్డి, నామ ప్రవీణ్,పానుగంటి మల్లారెడ్డి, స్వామి నాయుడు, అరవింద్ రెడ్డి, ప్రవీణ్ రెడ్డి,గంగయ్య, నరేష్ యాదవ్, సత్యం, లింగయ్య,గుర్వయ్య, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ హయాంలోనే అభివృద్ధి

- మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి

నవతెలంగాణ-పెన్‌పహాడ్

కాంగ్రెస్ హయాంలోనే దేశంలో, రాష్ట్రంలోని అభివృద్ధి జరిగిందని మాజీ మంత్రి, ఏఐసీసీ కమిటీ సభ్యులు రాంరెడ్డి దామోదర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని లింగాల గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వచ్చే ఎన్నికల్లో ప్రజల అవసరాల మేరకు ఏఐసీసీ నాయకులు రాహుల్ గాంధీ ముందు చూపుతో ఏర్పాటు చేసిన మేనిఫెస్టోను గడపగడపకు అందించనున్నట్లు తెలిపారు. రాహుల్ గాంధీ జూడో యాత్రకు దేశ రాష్ట్ర ప్రజల నుండి విశేష స్పందన లభించిందని దేశ ప్రాంతీయ సమస్యలను తెలుసుకున్న నాయకులు రాహుల్ గాంధీ అన్నారు. ఈనెల 26 నుండి గడపగడపకు కాంగ్రెస్లో భాగంగా ప్రజల వద్దకు వెళ్లనున్నట్లు అదేవిధంగా వచ్చేనెల 6 నుండి మండలంలో కూడా గడపగడపకు వెళ్లి ప్రజా సమస్యలను తెలుసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తూముల సురేష్ రావు, నాయకులు కొప్పుల వేనారెడ్డి, నారాయణ ప్రవీణ్‌రెడ్డి, ఆర్తి కేశవులు, దొంగరి జనార్దన్, మామిడి చంద్రం, జూకూరి గాంధీ, భూక్య జామా నాయక్, పెద్దపోలు వెంకటేశ్వర్లు, సునీల్, దొంగరి సైదులు, శివనాయక్, రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

వేసవిలో మొక్కలకు నీళ్లు పోయాలి

నవతెలంగాణ- చివ్వేంల

రానున్న వేసవిలో మొక్కలకు తప్పనిసరిగా నీళ్లు పోయాలని ఎంపీవో గోపి అన్నారు. మండల పరిధిలోని పులితండలో శుక్రవారం గ్రీన్‌డే సందర్భంగా హరితహారంలో నాటిన మొక్కలకు సర్పంచ్ ధారావత్ వీరన్నతో కలిసి నీళ్లు పోసి మాట్లాడారు. మొక్కలు పెంచడం వల్ల పర్యావరణ కాలుష్యాన్ని తగ్గించవచ్చని సూచించారు.ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి కార్యదర్శి అశోక్ కుమార్, ఫీల్డ్ అసిస్టెంట్ నాగు గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

5న గురుకుల కళాశాల ప్రవేశ పరీక్ష

నవతెలంగాణ- బీబీనగర్

తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో(సీఓఈ), డిగ్రీ ప్రవేశ లకు పరీక్షలు ఈ నెల 5న నిర్వహించనున్నట్టు కళాశాల రీజినల్ కోఆర్డినేటర్ రజిని శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు, ప్రవేశ పరీక్ష కోసం ఆన్లైన్లో దరఖాస్తులు చేసుకున్న విద్యార్థులు హాల్ టికెట్లను డౌన్లోడ్ చేసుకొని ఆయా పరీక్ష కేంద్రాలకు గంట ముందుగా చేరుకోవాలని పేర్కొన్నారు, పరీక్ష సమయం ఉదయం 10 గంటల నుండి 1:00 వరకు సీవో పరీక్ష, మధ్యాహ్నం 2:30 నుండి సాయంత్రం 5 గంటల వరకు డిగ్రీ పరీక్ష నిర్వహించినట్టు తెలిపారు.

మాటూరులో కంటి వెలుగు ప్రారంభం

నవతెలంగాణ -ఆలేరురూరల్

మండలంలోని మాటూరు గ్రామ ఆస్పత్రిలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు కార్యక్రమాన్ని శుక్రవారం సర్పంచ్ పోతిరెడ్డి స్వప్న స్కైలాబ్ రెడ్డి ,వైస్ ఎంపీపీ ఇల్లందుల మల్లేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో 18 సంవత్సరాలు పైబడిన వారు కంటి పరీక్షలు చేయించుకోవాన్నారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు ఆకుల స్వామి, నాయకులు సత్యనారాయణ, ఆశా వర్కర్ లు నిర్మల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



విజయవంతంగా అమలవుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు

- కలెక్టర్ పమేలా సత్పతి

నవతెలంగాణ -భువనగిరిరూరల్

జిల్లాలో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు విజయవంతంగా అమలవుతున్నట్లు కలెక్టర్ పమేలా సత్పతి తెలిపారు. శుక్రవారం 11 రాష్ట్రాల నుండి వచ్చిన సంసద్ ఆదర్శ్ గ్రామ యోజన కేంద్ర ప్రత్యేక అధికారుల 78 మంది బృందం సెక్రటరీ కైలాష్ కుమార్, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ లఖన్ సింగ్, ప్రాజెక్ట్ మానిటరింగ్ ఆఫీసర్ ప్రదీప్త శేఖర్, ట్రైనింగ్ మానిటరింగ్ ఆఫీసర్ శ్రీనివాసమూర్తి ఆధ్వర్యంలో కలెక్టర్‌ను కలిశారు. ఈ సందర్భంగా కలెక్టరేట్ మీటింగ్ హాల్‌లో జరిగిన సమావేశంలో జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై కలెక్టర్ వారికి వివరించారు. సంసద్ ఆదర్శ గ్రామీణ యోజన కార్యక్రమాలలో జిల్లాలోని వడపర్తి, కొలనుపాకన్నారు. పల్లెప్రగతి కార్యక్రమాల ద్వారా గ్రామాల వికాసానికి కావాల్సిన పనులను గ్రామ సభలలో గుర్తించి పనులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి గ్రామ పంచాయతీకి ట్రాక్టర్, ట్రాలీ, ట్యాంకర్ ఏర్పాటుతో పచ్చదనం, పారిశుధ్య నిర్వహణను పకడ్బందీగా చేపడుతున్నట్లు తెలిపారు. ఇంటింటి తడి పొడి చెత్త సేకరించినట్టు తెలిపారు. శుక్రవారం సభల ఏర్పాటుతో అంగన్వాడీలలో, గ్రామ పంచాయతీల్లో మాతా శిశు సంరక్షణ కోసం తల్లులకు, గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు విశదీకరిస్తూ అవగాహన కల్పిస్తున్నామన్నారు. ఆశా, ఎఎన్ఎం సిబ్బంది తోడ్పాటుతో ప్రతి ఇల్లు సందర్శించి ఆరోగ్య సేవలు, సలహాలు, మందులు అందించడం జరుగుతున్నదని, మహిళల్లో 70 శాతం ఉన్న రక్తహీనతను 40 శాతానికి తగ్గించడం జరిగిందని, పోషణలోపం ఉన్న పిల్లలను సాధారణ స్థితికి తీసుకు రావడం జరుగుతున్నదన్నారు.

వడపర్తి గ్రామ సందర్శన

అనంతరం ప్రతినిధుల బృందం జాతీయ స్థాయిలో సంసద్ ఆదర్శ గ్రామ యోజన కింద కేంద్ర ప్రభుత్వంచే ర్యాంకింగ్ పొంది ప్రథమ స్థానంలో నిలిచిన భువనగిరి మండలం వడపర్తి గ్రామాన్ని సందర్శించి, క్షేత్ర పరిశీలన జరిపారు. పాఠశాల అభివృద్ధి పనులను, టాయిలెట్స్ తరగతి గదులను, నర్సరీ, అంగన్వాడి, వైకుంఠధామం, తడి చెత్త పొడి చెత్త సెగ్రిగేషన్, కంపోస్ట్ షెడ్లను పరిశీలించారు. అలాగే గ్రామంలో ప్రజా పంపిణీ వ్యవస్థను పరిశీలించారు. గ్రామసభలో పాల్గొని స్థానిక సర్పంచ్ ఎలిమినేటి కృష్ణారెడ్డి, ప్రజలతో ముఖాముఖి జరిపారు. గ్రామపంచాయతీ ద్వారా ప్రజలకు అందే వివిధ సేవలను వివరాలను అడిగి తెలుసుకున్నారు. గ్రామ సమాఖ్య మహిళా సంఘాల పనితీరును పరిశీలించారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ కార్య నిర్వహణ అధికారి సిహెచ్ కృష్ణారెడ్డి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మందడి ఉపేందర్ రెడ్డి, జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈఓ శ్రీనివాసరావు, డీఆర్డీఏ పీడీ నాగిరెడ్డి, ఏపీడీ శ్యామల, భువనగిరి మండల అభివృద్ధి అధికారి నరేందర్ రెడ్డి, గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారులు పాల్గొన్నారు.



గ్రామీణ క్రీడలను ప్రోత్సహించాలి

నవతెలంగాణ-గుండాల

విద్యార్థులను తల్లిదండ్రులు విద్యతో పాటు గ్రామీణ క్రీడలను ప్రోత్సహించాలని డీసీసీబీ చైర్మెన్ గొంగిడి మహేందర్ రెడ్డి అన్నారు.శుక్రవారం మండలంలోని వెల్మజాల గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మహేంద్ర యువసేన ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉమ్మడి నల్లగొండ,వరంగల్ జిల్లాల స్థాయి కబడ్డీ పోటీలను ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ క్రీడలు ఆణి ముత్యాల్లాంటి క్రీడాకారుల నైపుణ్యాన్ని వెలికి తేసేందుకు, మానసిక,శారీరక ఉల్లాసానికి దోహద పడతాయన్నారు. విద్యార్థినులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.ఇ ఆయన విద్యార్థులకు నగదు ప్రోత్సాహాన్ని అందించారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ తాండ్ర అమరావతి, జిల్లా కోఆప్షన్ సభ్యుడు ఎండీ ఖలీల్,వైస్ ఎంపీపీ మహేశ్వరం మహేందర్ రెడ్డి,మార్కెట్ వైస్ చైర్మన్ మూగల శ్రీనివాస్,సర్పంచ్ సంగి బాలకృష్ణ,ఎంపీటీసీ సంగి అలివేలు,ఎస్ఐ డి.యాకన్న, హెచ్ఎం యాదగిరి నాయకులు మందడి రామకృష్ణారెడ్డి, గడ్డమీది పాండరి గౌడ్,సంగి వేణుగోపాల్, కోలుకొండ రాములు,దార సైదులు,సింగారం పాండు,బాలకొమురయ్య,ప్రకాష్,అంజిరెడ్డి, రాజాపేట, గుండాల యూత్ అధ్యక్షులు పల్లె సంతోష్ గౌడ్,అట్ల రంజిత్ రెడ్డి నిర్వాహకులు దయాకర్, తదితరులు పాల్గొన్నారు.

మెయిన్ సెంట్రీని అభినందించిన సీపీ

నవతెలంగాణ -భువనగిరిరూరల్



1999లో తాను నల్లగొండ ఏఎస్పీగా పని చేస్తున్న సమయంలో బొమ్మలరామారం పోలీసు స్టేషన్ మీద జరిగిన నక్సలైట్ దాడిలో ప్రాణాలకు తెగించి ఎదుర్కొన్న ఏడుగురు పోలీసు సిబ్బందిలో ఒకరైన కానిస్టేబుల్ గుత్త వెంకట్ రెడ్డిని శుక్రవారం రాచకొండ కమిషనరేట్ సీపీ చౌహాన్ తన ఆఫీస్ నెరేడ్మెట్‌కు పిలిపించుకుని అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బొమ్మలరామారం పోలీసు స్టేషన్ మీద 1999 జనవరి 30న అర్ధరాత్రి హఠాత్తుగా జరిగిన సాయుధ నక్సలైట్ దాడిని ప్రాణాలకు తెగించి ఎదుర్కొన్న ఏడుగురు పోలీసు సిబ్బందిలో గుత్తా వెంకట్ రెడ్డి ఒకరిని అన్నారు. అర్ధరాత్రి నుంచి తెల్లవారుజాము వరకూ జరిగిన, 40మందికి పైగా పాల్గొన్న ఈ దాడిలో అప్పుడు మెయిన్ సెంట్రీగా బాధ్యతలు నిర్వర్తిస్తున్న కానిస్టేబుల్ గుత్త వెంకట్ రెడ్డి తన తోటి ఆరుగురు సిబ్బందితో కలిసి ప్రాణాలను సైతం లెక్క చేయకుండా పోరాడి నక్సలైట్ ల దాడి నుండి స్టేషన్ ను, సిబ్బందిని రక్షించారని తెలిపారు. సివిల్స్‌కి ప్రిపేర్ అవుతున్న వెంకట్ రెడ్డి కూతురు స్నేహ రెడ్డిని అభినందించారు. ప్రిపరేషన్ కు అవసరమైన గైడెన్స్, ప్రోత్సాహం అందిస్తామని తెలిపారు.

సజావుగా లబ్ధిదారుల ప్రక్రియను పూర్తి చేస్తాం

నవతెలంగాణ- ఆలేరుటౌన్

మండల కేంద్రంలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీ లో సజావుగా లబ్ధిదారులకి ఎంపిక ప్రక్రియను పూర్తి చేస్తామని తహసీల్దార్ రామకృష్ణ చెప్పారు. మండల కేంద్రంలో శుక్రవారం అఖిలపక్ష కమిటీ సభ్యులతో కలిసి ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారుల ఎంపిక నిమిత్తము గతంలోనూ లబ్ధిదారుల సమక్షంలో వివిధ పార్టీలతో సమీక్ష సమావేశం నిర్వహించినట్లు చెప్పారు. 500 దరఖాస్తులను పరిశీలించి వడపోతలో దాదాపు 400 పక్కన పెట్టినట్టు తెలిపారు.100 పైసలుకున్న దరఖాస్తులలో తిరిగి, సజావుగా పరిశీలన చేసి ఎంపిక ప్రక్రియ పూర్తి చేస్తామన్నారు. ఈ సమావేశంలో వార్డు కౌన్సిలర్లు అఖిలపక్ష కమిటీ సభ్యులు, రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

పెంచిన గ్యాస్ ధరలను ఉపసంహరించుకోవాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్

నవతెలంగాణ -రామన్నపేట

పెరిగిన గ్యాస్ ధరలతో కుటుంబ పోషణ భారంగా మారుతున్నందున ప్రభుత్వం వెంటనే పెంచిన గ్యాస్ ధరలను ఉపసంహరించుకోవాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సీపీఐ(ఎం)ఆధ్వర్యంలో పెరిగిన గ్యాస్ ధరలను నిరసిస్తూ మండల కేంద్రంతోపాటు మునిపంపుల, పల్లివాడ, వెల్లంకి గ్రామాలలో గ్యాస్ సిలిండర్లతో నిరసన కార్యక్రమం నిర్వహించారు. సుభాష్ సెంటర్‌లో ఆయన మాట్లాడుతూ అదుపు లేని ధరలతో పేదలపై మోడీ ప్రభుత్వం భారాలు మోపుతుందని విమర్శించారు. కరోనా కష్టకాలంలో ప్రజలు ఉపాధి కోల్పోయి ఇప్పుడిప్పుడే కోలుకుంటున్న ఈ సమయంలో పెరిగిన గ్యాస్ ధరలతో ప్రజలు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం అదుపు లేకుండా పెంచుతున్న గ్యాస్ ధరలు దేశ ప్రజలకు గుదిబండగా మారాయన్నారు. గ్యాస్ కొనలేక మహిళలు కట్టెల పొయ్యి శరణ్యమని అంటున్నారన్నారు. గ్యాస్ పక్కకు వేసే పరిస్థితి వచ్చిందన్నారు. కట్టెల పొయ్యి వాడకం అంటూ మళ్లీ వస్తే పొగతో మహిళలు అనారోగ్యానికి గురవుతారన్నారు. గ్యాస్ కి 1200రూపాయలు చెల్లించాల్సి వస్తుందన్నారు. పాలకులు స్పందించి ధరలను తగ్గించని పక్షంలో ప్రజలనూ చైతన్యం చేసి పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మేక అశోక్ రెడ్డి, మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, నాయకులు వనం ఉపేందర్, కూరెళ్ళ నరసింహ చారి, బల్గూరి అంజయ్య, వైస్ ఎంపిపి నాగటి ఉపేందర్, యాదాసు యాదయ్య, కల్లూరి నగేష్, జంపాల అండాలు, కందులహనుమంతు, ఎండి రషీద్, ఆవనగంటి నగేష్, గొరిగె సోములు, అప్పం సురెందర్, పిట్టల శ్రీను, మునుకుంట్ల లెనిన్, బావండ్లపల్లి సత్యం, గుండాల భిక్షం, రాపోలు ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.


రామన్నపేటలో మాట్లాడుతున్న జిల్లా కార్యదర్శి జహంగీర్


సంస్థాన్‌నారాయణపురం


యాదగిరిగుట్ట


బొమ్మలరామారం

వలిగొండ: కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలను తగ్గించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజుగౌడ్ , జిల్లా కమిటీ సభ్యులు మద్దెల రాజయ్య, మండల కార్యదర్శి సిర్పంగి స్వామి డిమాండ్ చేశారు. గ్యాస్ ధరలను తగ్గించాలని డిమాండ్ చేస్తూ ఆ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం మండల కేంద్రంలోని రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద ప్రధాని నరేంద్ర మోడీ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీజేపీ అధికారంలోకి వచ్చిన 9ఏండ్ల కాలంలో సుమారు 13 సార్లు గ్యాస్ ధరలను పెంచి పేద ప్రజలు సామాన్యులపై విపరీతమైన భారాలు వేసిందన్నారు . పెట్రోల్ డీజిల్ ధరలతో పాటు నిత్యవసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగి ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు పడుతుంటే సరిపోనట్టు మళ్లీ గ్యాస్ ధరల్ని పెంచడం మూలికే నక్కపై తాటిపండు పడ్డ విధంగా ఉందన్నారు. వెంటనే ధరలను తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు చీరక శ్రీశైలం రెడ్డి మెరుగు వెంకటేశం,కూర శ్రీనివాస్, కల్యారి రామచంద్రం మండల కమిటీ సభ్యులు మొగిలిపాక గోపాల్,కొండే కిష్టయ్య,గాజుల ఆంజనేయులు, కర్ణకంటి యాదయ్య, కందడి సత్తిరెడ్డి,దుబ్బ లింగం,కవిడే సురేష్, కల్యారి ముత్యాలు నాయకులు దొడ్డి బిక్షపతి, ధ్యానబోయిన యాదగిరి, వేముల నాగరాజు, రాధారపు మల్లేశం, చేగూరు నగేష్,పలుసం లింగం,కోరబోయిన మహేష్, జరుగుమల్ల శ్రీకాంత్, తాందారుపల్లి గోపాల్,ఆవనగంటి గణేష్, బొడ్డు రాములు పాల్గొన్నారు

చౌటుప్పల్ : కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పెంచిన వంటగ్యాస్ ధరలు ఉపసంహరించుకోవాలని డిమాండ్‌చేస్తూ సీపీఐ(ఎం), ప్రజాసంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం చౌటుప్పల్ పట్టణకేంద్రంలో నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) మున్సిపల్ కార్యదర్శి బండారు నర్సింహా, వ్యవసాయ కార్మికసంఘం మండలకార్యదర్శి బొజ్జ బాలయ్య మాట్లాడారు. వంటగ్యాస్ సిలిండర్ ధర ఎనిమిదేళ్ల క్రితం రూ.400 ఉండగా నేడు బీజేపీ ప్రభుత్వంలో రూ.1176కు పెంచి పేద, మధ్యతరగతి ప్రజల నడ్డివిరుస్తుందన్నారు. గ్యాస్‌తోపాటు పెట్రోల్, డీజిల్, నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెంచడంతో సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శివర్గ సభ్యులు ఆకుల ధర్మయ్య, నాయకులు బొమ్మకంటి కృష్ణ, ఆదిమూలం నందీశ్వర్, బత్తుల దాసు, సామిడి నాగరాజురెడ్డి, పల్లె మధుకృష్ణ, మదార్, బోయ యాదయ్య, జక్కిడి అంజిరెడ్డి, పంతంగి సోమరాజు, బత్తుల జయమ్మ, శంకర్‌రెడ్డి, వీరమల్ల యాదయ్య, వనజ, ప్రకాశ్, పంతంగి సంధ్య, బుచ్చయ్య, పుష్ప, ఆండాలు పాల్గొన్నారు.

సంస్థాన్‌నారాయణపురం : బీజేపీ ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలను తగ్గించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం మండల కేంద్రంలో సీపీఐ(ఎం),బీఆర్ఎస్ పార్టీలు వేర్వేరుగా ఆందోళన కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆ పార్టీ నాయకులు మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినాక విపరీతంగా గ్యాస్ పెట్రోల్ డీజిల్ ధరలు పెంచి ప్రజల నడ్డి విరిస్తుందన్నారు.ధ నవంతులను మరింత ధనవంతులుగా చేస్తు పేదలను మరింత పెదలుగా మారుస్తుందన్నారు.నిరసనగా వంట వార్పు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) సీనియర్. నాయకులు దోంతగాని పెద్దలు,జిల్లా కమిటి సబ్యులు గుంటోజు శ్రీనివాసాచారి, మండల కార్యదర్శి దొడ యాదిరెడ్డి, డివైఎఫ్ఐ నాయకులు.దొంతగాని అమరేందర్, మండల కమిటీసభ్యులు చింత కాయల నర్సిహ్మా, పిట్ట రాములు, కర్థాలబిక్షం,సుర్వి కృష్ణమూర్తి, పల్లె యాది రెడ్డి,గుంట్టోజు సుదర్శన్ చారి,భొమ్మగాని రయ్యా,చాడ.నర్సింహా,చెర్కుపల్లి.నర్సింహా,సిహెచ్.గాలయ్య పలువుర ం బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

ఆలేరురూరల్ : కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం వంట గ్యాస్ సిలిండర్ ధరలను పెంచి సామాన్య ప్రజలపై మోయలేని బారం వేస్తుందని, తక్షణమే పెంచిన గ్యాస్ సిలిండర్ ధరలను ఉపసంహరించుకుని, ప్రజలపై బారం పడకుండా చూడాలని సీపీఎం పార్టీ మండల కార్యదర్శి వర్గ సభ్యులు సూదగాని సత్యరాజయ్య, బుగ్గ నవీన్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.,శుక్రవారం ఆలేరు మండలం శర్బనాపురం గ్రామపంచాయతీ కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు కారే రాజు, బద్దం ముత్తిరెడ్డి, గడ్డమీది యాదగిరి, వార్డు సభ్యులు సూదగాని నరేందర్, నవీన్, మల్లేష్, సైదాపురం భాస్కర్, కందుల యాదగిరి, అంగడి యాదగిరి, బోడ రఘుపతి తదితరులు పాల్గొన్నారు.

బొమ్మలరామారం : మండల కేంద్రంలోని సీపీఐఎం ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించారు.మండల కార్యదర్శి ర్యకల శ్రీశైలం మాట్లాడుతూ..మోడీ సర్కార్ పేద ప్రజలపై నిరంతరం భారం మోపుతూ పెంచిన గ్యాస్ ధరలను తగ్గించాలని , మండలో నిరసిస్తూ పెంచిన ధరను వెంటనే ఉపసంహరించుకోవాలని నిరసన తెలియజేయడం జరిగిందన్నారు.పెంచిన ధరలు వెంటనే తగ్గించకపోతే తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మైలారం లక్ష్మయ్య సంసారం యాదయ్య ,ముక్కాల పున్నమ్మ ,బోదాస్ నరసమ్మ నరేష్, సమంత, తదితరులు పాల్గొన్నారు

మోత్కూర్: కేంద్ర ప్రభుత్వం పెంచిన వంటగ్యాస్ ధరలను వెంటనే ఉపసంహరించుకోవాలని సీపీఐ(ఎఎం) జిల్లా కమిటీ సభ్యుడు బొల్లు యాదగిరి డిమాండ్ చేశారు. పెంచిన వంటగ్యాస్ ధరలను నిరసిస్తూ సీపీఎం ఆధ్వర్యంలో శుక్రవారం మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో నిరసన చేపట్టి ప్రధాని మోడీ దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి తొమ్మిదేళ్లుగా వంట గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలను అడ్డగోలుగా పెంచుతుందని, రూ.400 ఉన్న సిలిండర్ ధర నేడు 1150 అయ్యిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు, జిల్లా కమిటీ సభ్యులు రాచకొండ రాములమ్మ, జిల్లా నాయకులు కూరెళ్ళ రాములు, కందుకూరి నర్సింహ, పిట్టల చంద్రయ్య, తాటి కరుణాకర్, మాండ్ర చంద్రయ్య, లక్ష్మి, చిందం శ్రీను తదితరులు పాల్గొన్నారు.


చౌటుప్పల్


వలిగొండ


మోత్కూరు

యాదగిరిగుట్ట: కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలను తగ్గించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో యాదగిరిగుట్ట పట్టణంలో, యాదగిరిగుట్ట మండలం గౌరాయపల్లిలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మంగ నరసింహులు మాట్లాడుతూ జేపీ ప్రభుత్వం గృహ వినియోగదారుల వంట గ్యాస్ సిలిండర్ రూ.50 ,కమర్షియల్ గ్యాస్ సిలిండర్ 350 రూపాయలు పెంచిందని ఆవేదన వ్యక్తం చేశారు. పెరిగిన సిలిండర్ ధరల వల్ల సామాన్య ప్రజలకు మోయలేని భారం పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు . ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి బబ్బూరి పోశెట్టి నాయకులు ఎస్కే లతీఫ్ కానుగంటి రామచందర్ బండ్రెడ్డి ఈశ్వర్ రెడ్డి కానుగంటి రాంబాయి వడ్లకొండ బిక్షపతి నేరేడు భాస్కర్ తమ్మలి తిరుపతయ్య బైరి సత్యనారాయణ బింగి నరహరి పల్లెపాటి శ్రీను దుషెట్టి బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.


ఆలేరురూరల్

ప్రజా వ్యతిరేక చర్యలకు పాల్పడుతున్న బీజేపీ ప్రభుత్వం

- రాష్ట్ర ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి

నవతెలంగాణ- ఆలేరుటౌన్

నరేంద్ర మోడీ నేతృత్వంలో బీజేపీ ప్రభుత్వం ప్రజావ్యతిరేక చర్యలకు పాల్పడుతుందని రాష్ట్ర ప్రభుత్వ విప్ , ఆలేరు శాసన సభ్యురాలు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి అన్నారు . నియోజకవర్గ కేంద్రంలో శుక్రవారం బస్టాండ్ చౌరస్తా ఆవరణలో రెండవ రోజు పెంచిన వంట గ్యాస్ ధరను నిరసిస్తూ మహిళలతో బిఆర్ఎస్ కార్యకర్తలతో కలిసి పెద్ద ఎత్తున నిరసన తెలియజేశారు. ప్రధాని నరేంద్ర మోడీ దిష్టిబొమ్మ దహనం చేశారు. బస్టాండ్ నుండి ఆర్ అండ్ బి కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా విలేకరులతో రాష్ట్ర ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మాట్లాడుతూ పెంచిన ధరలను నిరసిస్తూ స్వచ్ఛందంగా ఇండ్లలో ఉన్న మహిళలు కడుపు మంటతో రోడ్డెక్కి నిరసన తెలియజేస్తున్నారన్నారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం పేద ప్రజలను ఆగం చేసే విధంగా నిర్ణయాలు తీసుకుంటున్నారన్నారు. ప్రజలు పెరిగిన ధరల కారణంగా కట్టెల పొయ్యి పై వంట చేసే పరిస్థితి నెలకొందన్నారు. తరుచూ సిలిండర్ ధర పెంచుతూ,డొమెస్టిక్ సిలిండర్ పై రూ. 50 చొప్పున, కమర్షియల్ సిలిండర్ పై రూ. 350 చొప్పున పెంచడం దారుణమన్నారు. వెంటనే ధరలను తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు పుట్ట మల్లేశం,గంగుల శ్రీనివాస్, పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ కుండే సంపత్ ,యాదగిరిగుట్ట జెడ్పిటిసి తోటకూర అనురాధ, జిల్లా ఆర్టిఏ సభ్యులు పంతం కృష్ణ, గొర్ల కాపరుల సంఘం జిల్లా డైరెక్టర్ జల్లి నరసింహులు,గ్రంధాలయాల డైరెక్టర్ ఆడెపు బాలస్వామి,వార్డు కౌన్సిలర్లు బేతి రాములు, రాయపురం నరసింహులు, పిఎసిఎస్ చైర్మన్ మొగలగాని మల్లేశం, వైస్ చైర్మన్ చింతకింది చంద్రకళ మురహరి, డైరెక్టర్లు ఆరే మల్లేశం, బిక్షపతి, ఎంపీటీసీ జూకంటి అనురాధ అనిల్, సర్పంచులు బండ పద్మా పర్వతాలు, కోటగిరి పండరి, తదితరులు పాల్గొన్నారు.



ఆలేరుటౌన్

భువనగిరి : కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్లకు కొమ్ముకాస్తూ ధరలు పెం పేదల నడ్డి విరుస్తోందని భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి అన్నారు. వంట గ్యాస్ సిలిండర్ ధర పెంపును నిరసిస్తూ శుక్రవారం జిల్లా కేంద్రంలోని జగ్జీవన్ రావు చౌరస్తా వద్ద రహదారిపై బీఆర్ఎస్ ఆధ్వర్యంలో చేపట్టిన నిరసనలో ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి స్థానిక ప్రజాప్రతినిధులతో బైటాయించారు. సిలిండర్లను పక్కన పెట్టి కట్టెలపొయ్యిపై వంటలు చేశారు. అనంతరం ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ అధికారంలోకి రాకముందు యూపీఏ ప్రభుత్వంలో రూ.400 ఉన్న వంటగ్యాస్ సిలిండర్ రేటు నేడు రూ.1,200కు చేరిందన్నారు. అప్పట్లో గ్యాస్ ధర పెంచితే ప్రస్తుత కేంద్ర మంత్రి స్మృతీ ఇరానీ రోడ్లపై కట్టెల పొయ్యిపై వంట చేసి ఆందోళనలు నిర్వహించారని గుర్తుచేశారు. మరి ఇప్పుడు గ్యాస్ ధర పెంచినా ఆమె ఎందుకు స్పందించడం లేదన్ని ప్రశ్నించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అచ్చేదిన్ అంటివి ఇప్పుడు గ్యాస్ సిలిండర్ల ధరను పెంచి ప్రజలను చచ్చేదిన్ స్థాయికి తేస్తివి అంటూ.. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తీరుపై అసహనం వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి జిల్లా కన్వీనర్ కొలుపుల అమరేందర్, మున్సిపల్ చైర్మన్ ఏనాబోయిన ఆంజనేయులు, భువనగిరి ఎంపీపీ నారాల నిర్మల వెంకటస్వామి యాదవ్, జడ్పిటిసి సూబ్బురు బీరు మల్లయ్య, వైస్ చైర్మన్ చింతల కృష్ణయ్య పట్టణ అధ్యక్షులు ఏవి కిరణ్ కుమార్, జనగాం పాండు, బలుగురి మధుసూదన్ రెడ్డి, కంచి మల్లయ్య, రత్నపురం పద్మ, రాంపల్లి నగేష్, జలీల్, పెద్ద ఎత్తున బి ఆర్ ఎస్ నాయకులు పాల్గొన్నారు.


భువనగిరి

పదిలో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలి

- జిల్లా విద్యాధికారి నారాయణరెడ్డి

నవతెలంగాణ -బీబీనగర్



రానున్న పదవ తరగతి వార్షిక వార్షిక పరీక్షల్లో వందశాతం ఉత్తీర్ణత సాధించాలని జిల్లా విద్యాశాఖ అధికారి నారాయణరెడ్డి అన్నారు, శుక్రవారం మండల పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బీబీనగర్, వెంకిర్యాల, కొండమడుగు పాఠశాలలను పరిశీలించారు. సందర్భంగా ఆయా పాఠశాలలో నిర్వహించిన ప్రీ ఫైనల్ పరీక్ష ఫలితాలపై అసంతృప్తి వ్యక్తపరిచారు. బీబీనగర్ వెంకిర్యాల పాఠశాలలో ఫలితాలపై అసంతృప్తి వ్యక్తపరుస్తూ ఇద్దరు ఉపాధ్యాయులపై నోటీసులు జారీ చేసినట్లు మండల విద్యాధికారి నాగవర్ధన్ రెడ్డి తెలిపారు, కొండమడుగులో పాఠశాల నిర్వహించిన పరీక్షలు పై ఆయన సంతృప్తి వ్యక్తం పరిచినట్లు తెలిపారు, రానున్న వార్షిక పరిక్షలో వందశాతం ఉత్తీర్ణత సాధించాలని ఇందుకోసం తగిన విధంగా ఉపాధ్యాయులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఉపాధ్యాయులైన వేళ

నవతెలంగాణ -ఆలేరు రూరల్

ఆలేరు మండలం శ్రీనివాసపురం ప్రాథమిక ప్రభుత్వ పాఠశాలలో శుక్రవారం ఘనంగా స్వపరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు టీచర్లుగా పాఠశాలలో విద్యాబోధన చేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ వడ్ల నవ్య శోభన్ బాబు ఈ కార్యక్రమానికి హాజరై విద్యార్థులను అభినందించారు .ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విజయ రాణి, ఉపాధ్యాయులు విజయలక్ష్మి ,శ్రీనివాస్ ఉపాధ్యాయులుగా మారిన విద్యార్థులు కౌశిక్ ,సత్య, మణికంఠ ,భానుచరణ్ ,సుశాంత్, సన్నీ, ధనుషా, అక్షయ, రేణుక ,అక్షర ,దివ్య హర్షవర్ధన్ ,అభినయ్ ,సాత్విక్ ,సమంత ,అభినయ్ ,మనోజ్, క్రిష్ పాల్గొన్నారు.





'వైఎస్ షర్మిలమ్మకు రుణపడి ఉంటా'

నవతెలంగాణ- ఆలేరురూరల్

వైస్సార్ తెలంగాణ పార్టీ అధినేత్రి షర్మిలకు ఎల్లకాలం రుణపడి ఉంటానని ఆలేరు నియోజకవర్గం కోఆర్డినేటర్ గ్యార నరేష్ అన్నారు. శుక్రవారం షర్మిలతో పాదయాత్రలో పాల్గొని మాట్లాడుతూ వైయస్సార్ తెలంగాణ పార్టీని బలోపేతం చేసేందుకు కృషి చేస్తామన్నారు రానున్న రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చేది వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ అని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పిట్ట రాంరెడ్డి ,వాడుక రాజగోపాల్, గట్టు రామచందర్, నీలం రమేష్, కవిత ,లింగారెడ్డి తదితరులు ఉన్నారు.

కనకదుర్గమ్మ గుడి విగ్రహప్రతిష్ఠాపన మహోత్సవంలో ఎమ్మెల్యే

నవతెలంగాణ -యాదగిరిగుట్టరూరల్



మండలంలోని బాహుపేట గ్రామంలో శక్రవారం కనకదుర్గమ్మ గుడి విగ్రహప్రతిష్ఠాపన మహోత్సవానికి ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి హాజరై పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ అనురాధ, సర్పంచ్ కుండే పద్మ, పీఏసీఎస్ చైర్మెన్ ఇమ్మడి రాంరెడ్డి, మండల బీసీ సెల్ అధ్యక్షుడు కవిడే మహేందర్ ,బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు అరే శ్రీనివాస్ గౌడ్, పెద్దిరెడ్డి కృష్ణ రెడ్డి , అరే రాజు గౌడ్, భాస్కర్ రెడ్డి ,కుండే క్రాంతి ,కుండే శ్రీకాంత్, మొటే నాగరాజు,అరే ప్రశాంత్ గౌడ్,కుండే శ్రవణ్,కరుణాకర్ గౌడ్ ,సత్తిబాబు,శ్రీశైలం, రవి ,పంజాల సురేష్, పాల్గొన్నారు.

దుర్గమ్మ పండుగ వేడుకల్లో పాల్గొన్న ఎంపీ కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి, బీర్ల అయిలయ్య

యాదగిరిగుట్ట మండలం బహుపేట గ్రామంలో శుక్రవారం దుర్గమ్మ పండుగ వేడుకల్లో పాల్గొన్న భువనగిరి ఎంపీ కోమటి రెడ్డి వెంకటరెడ్డి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బీర్ల అయిలయ్య అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు.

ఎంపీపీ పరామర్శ

నవతెలంగాణ-నాంపల్లి

నాంపల్లి మండలంలోని బండతిమ్మపురం గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్ బుడిగపాక అంజయ్య కుమారుడు తరుణ్ రోడ్డు ప్రమాదంలో గాయపడి హైదరాబాద్‌లోని బృంగి హాస్పిటల్లో చికిత్స పొందుతున్నారు. నాంపల్లి ఎంపీపీ ఏడుదోడ్ల శ్వేతా రవీందర్‌రెడ్డి దంపతులు శుక్రవారం ఆస్పత్రికి వెళ్లి తరుణ్‌ని పరామర్శించి డాక్టర్‌తో మాట్లాడి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకోని రూ.12 వేలు ఆర్థిక సాయం అందజేశారు. అలాగే మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది రూ. 20 వేలు ఆర్థిక సాయం అందజేశారు. పరామర్శించిన వారిలో నాంపల్లి మండల పరిషత్ అభివృద్ధి అధికారి కే. శేషు కుమార్, సినియర్ పంచాయతీ కార్యదర్శి సిలివేరు పెద్దయ్య, టెక్నికల్ అసిస్టెంట్ భాస్కర్ తదితరులున్నారు.

చదువు పట్ల శ్రద్ధ కనబరిస్తే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చు

నవతెలంగాణ-నాగార్జునసాగర్

విద్యార్థులు చదువు పట్ల శ్రద్ధ కనబరిస్తే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని విజయపురి నార్త్ ఎస్ఐ రాంబాబు అన్నారు. నందికొండ హిల్ కాలనీలోని బీసీ గురుకుల కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సర విద్యార్థులకు వీడ్కోలు సభ కార్యక్రమాన్ని ఇంటర్ మొదటి సంవత్సర విద్యార్థులు, కళాశాల అధ్యాపకులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎస్ఐ రాంబాబు హాజరై కళాశాల ప్రిన్సిపాల్ రజనీకాంత్‌తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. అనంతరం విద్యార్థులు నిర్వహించి సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ హేమలత, డిప్యూటీ వార్డన్ చంద్రమౌళి, పీడి జ్యోతి, లైబ్రెరియన్ సబిత, ఆధ్యాపకులు కృష్ణ, జగన్, శ్యామసుందర్, సునిత్, ధనమ్మ శ్రీధర్ రెడ్డి, యాదగిరి, రవి, సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ హయంలోనే అన్ని వర్గాల అభివృద్ధికి కృషి

నవతెలంగాణ-మునుగోడు

తెలుగుదేశం పార్టీ హాయంలోనే తెలంగాణ ప్రాంతం అభివృద్ధికి నోచుకుందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జక్కలి ఐలయ్య యాదవ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించి ఇల్లు ఇల్లు తిరిగి కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఐలయ్యయాదవ్ మాట్లాడుతూ టీడీపీ అధికారంలో ఉన్నప్పుడు చేసిన అభివృద్ధిని మునుగోడు నియోజకవర్గ కేంద్రంలో ఇంటింటికి తెలుగుదేశం తెలియజేయాలని లక్ష్యంతో ఇంటింటి కార్యక్రమాన్ని నిర్ణయించామని తెలిపారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం తర్వాతనే అన్ని వర్గాల పేధ ప్రజలకు న్యాయం చేసిందని పేర్కొన్నారు. ఎన్టీఆర్ పెట్టిన చంద్రబాబు రూపు దిద్ది తెలంగాణలో బీసీలకు అంకితం చేసిన తెలుగుదేశం పార్టీని రాబోయే ఎన్నికల్లో ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్లమెంటు అధికార ప్రతినిధి మాక్కేన అప్పారావు, మునుగోడు మండల పార్టీ కన్వీనర్ రావెల ఆంతోని, చండూర్, నాంపల్లి, గట్టుప్పల్ మండల పార్టీ కన్వీనర్‌లు ఏర్రజెళ్ల లింగయ్య, మొగుదాల పార్వతమ్మ నెట్టు శ్రీకాంత్, నాయకులు ఎండీ.షరీఫ్, కొలను వేణుగోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అనర్హులకు డబల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించారని నిరసన

నవతెలంగాణ-దేవరకొండ

దేవరకొండ పట్టణంలో గురువారం రాత్రి లాటరీ పద్ధతి ద్వారా డబల్ బెడ్ రూమ్ ఇండ్లు లబ్ధిదారుల ఎంపికలో అవకతవకలు జరిగాయని, అనర్హులకు ఇండ్లు కేటాయించారని ఆరోపిస్తూ బీజేపీ ఆధ్వర్యంలో దరఖాస్తుదారులు శుక్రవారం ఆర్డీవో, తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కర్నాటి సురేష్, కృష్ణ ,గుండాల అంజయ్య ,గాజుల మురళి, జల్దా భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల భవన నిర్మాణానికి మోక్షం ఎన్నడో..?

నవతెలంగాణ-మాడుగులపల్లి

మండలంలోని పాములపాడు గ్రామంలో 2008 వ సంవత్సరంలో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హయాంలో రాజీవ్ విద్యా మిషన్ సక్సెస్ పథకం కింద జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల ఆంగ్ల మాధ్యమం కోసం విద్యాశాఖ మంజూరు చేసిన నూతన భవన నిర్మాణం సుమారు 14 సంవత్సరాలు కావస్తున్నప్పటికీ అసంపూర్తిగా ఉంది. ఎలాంటి గోడలు, పైకప్పు, కిటికీలు లేకుండా నిర్మానుష్యంగా ఉండడం వల్ల విద్యార్థులకు పాఠశాలలో సరియైన తరగతి గదులు లేకపోవడంతో చెట్ల కింద కూర్చోవలసి వస్తుంది. ఈ విషయంపై గతంలో పలుమార్లు విద్యాశాఖ ఏఈకి ఫిర్యాదు ఇచ్చినప్పటికీ జాప్యం చేస్తున్నారని, ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోకుండా నిర్లక్ష్యం వహిస్తుందని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు చొరవ తీసుకొని అసంపూర్తిగా ఉన్న భవనం త్వరితగతిన పూర్తి చేసి పిల్లలకు లైబ్రరీ, ఇండోర్ గేమ్స్, స్టడీ రూమ్స్ విద్యార్థులకు ఉపయోగపడే విధంగా ఉండాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.



విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు
ఏర్పుల వెంకటయ్య (సోషల్ వర్కర్)



గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన సక్సెస్ పథకం కింద మంజూరైన పాఠశాల భవనాన్ని అసంపూర్తిగా నిరుపయోగంగా ఉండడంవల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇకనైనా ప్రభుత్వం, అధికారులు ఈ పాఠశాలపై దృష్టి సారించి నిర్మాణాన్ని పూర్తి చేయాలి.

అసంపూర్తిగా ఉన్న భవనాలను పూర్తి చేస్తాం
బాలాజీ నాయక్ (ఎంఈఓ)



సర్వ శిక్ష అభియాన్ నుంచి సమగ్ర శిక్ష అభియాన్‌కు పథకం మారడం వల్ల అప్పుడున్న బడ్జెట్‌కు పథకం మారడంతో భవనాలు అసంపూర్తిగా ఉండిపోవడం జరిగింది. ఇప్పుడు తెలంగాణ ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన మన ఊరు మనబడి కార్యక్రమంలో ఇలా అసంపూర్తిగా ఉన్న భవనాలు మండలంలో ఎక్కడ ఉన్నా కూడా పూర్తి చేయాలని ఉత్తర్వులు వచ్చాయి. వీలైనంత తొందరగా అసంపూర్తిగా ఉన్న భవనాలను పూర్తి చేస్తాం.

ప్రీతి మరణానికి కారణమైన వారిని కఠినంగా శిక్షించాలి

నవతెలంగాణ-నాంపల్లి



కేఎంసీ విద్యార్థిని డాక్టర్ ప్రీతినాయక్ మృతికి కారణమైన వారిని వెంటనే కఠినంగా శిక్షించాలని, ఆమె కుటుంబానికి న్యాయం చేయాలని బహుజన సమాజ్ పార్టీ మునుగోడు నియోజకవర్గ ఇన్చార్జ్ ఆందోజు శంకరాచారి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన నాంపల్లి మండల కేంద్రంలో ర్యాగింగ్ భూతం వల్ల మరణించిన మెడికో ప్రీతి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ విద్యార్థులతో కలిసి మౌనం పాటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రీతి గిరిజన ఆడబిడ్డ కాబట్టే ఆమెకు న్యాయం చేయడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందని తెలిపారు. ప్రీతికో న్యాయం ప్రియాంకరెడ్డికో న్యాయమా అని ప్రశ్నించారు. ఇది ముమ్మాటికి ప్రభుత్వ హత్యే అని అన్నారు. ఇలాంటి సంఘటనలు మళ్లీ పునరావృతం కాకుండా యాంటీ ర్యాగింగ్ కమిటీలు వేసి ప్రభుత్వం పూర్తి బాధ్యత వహించాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో బహుజన్ సమాజ్ పార్టీ నాంపల్లి మండల అధ్యక్షుడు పల్లేటి వినోద్ కుమార్, మునుగోడు నియోజకవర్గ అధ్యక్షుడు గండు నాగేంద్రబాబు, స్వేరో స్టూడెంట్స్ యూనియన్ ఆకులపల్లి నరేష్, నాంపల్లి మండల ఉపాధ్యక్షుడు జిల్లగోని మహేష్ ముదిరాజ్, పసుమూరు గ్రామ అధ్యక్షుడు పంబాల వంశీ, కళాశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థినులకు వ్యాసరచన పోటీలు

నవతెలంగాణ- నాంపల్లి

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం నాంపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినిలకు ఐసీడీఎస్ ఆధ్వర్యంలో వ్యాసరచన పోటీలను నిర్వహించారు. గెలుపొందిన వారికి బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా నాంపల్లి ఎంపీపీ ఏడుదొడ్ల శ్వేత రవీందర్, జెడ్పీటీసీ ఎలుగోటి వెంకటేశ్వర్‌రెడ్డి పాల్గొని మాట్లాడారు. మహిళలకు, బాలికలకు ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను, చట్టాలను గురించి తెలియజేశారు. ఈ సందర్భంగా ఈ సమావేశానికి హాజరైన మహిళ ప్రజా ప్రతినిధులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సిడిపిఓ లావణ్య కుమారి, తహసిల్దార్ చిలుకూరి లాల్ బహదూర్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి కె శేషు కుమార్, అంగన్వాడి సూపర్వైజర్లు శశికళ, ప్రమీల, వసంత, సర్పంచ్ నాగులవంచ శ్రీలత, ఎంపిటిసి అన్నెపాక సరిత, నాంపల్లి మాజీ ఎంపీటీసీ కోరె ప్రమీల, పంచాయతీ కార్యదర్శి ఎండీ.సత్తర్, పాఠశాల ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్లు విద్యార్థులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు ప్రారంభించిన ఎంపీపీ

నవతెలంగాణ-నాంపల్లి

మండల పరిషత్ నిధులతో నాంపల్లి మండలంలోని తిరుమలగిరి గ్రామంలో అంగన్వాడి పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణానికి, ప్రాథమిక పాఠశాలలో టాయిలెట్స్ నిర్మాణానికి శుక్రవారం నాంపల్లి ఎంపీపీ ఏడు దొడ్ల శ్వేతా రవీందర్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి ఎలుగోటి వెంకటేశ్వర్ రెడ్డి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి కె. శేషు కుమార్, బీఆర్ఎస్ జిల్లా నాయకులు శీలం జగన్మోహన్ రెడ్డి, కడారి శ్రీశైలం పంచాయతీ కార్యదర్శి శంకర్, మొహమ్మద్ సలీం, కర్ణాకర్, మహమూద్, శ్రీను, షహీన్ పాషా, పల్లేటి స్వామి, అంగన్వాడీ టీచర్ ప్రసన్న లత పాల్గొన్నారు.



దమ్మున్న నాయకున్ని ఎన్నుకోవాలి

టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి ఉపేందర్ రెడ్డి

నవతెలంగాణ- ఆలేరురూరల్

తెలంగాణ రాష్ట్రాన్ని పాలించాలంటే దమ్మున్న నాయకుని ప్రజలు ఎన్నుకోవాలని టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి పేర్కొన్నారు శుక్రవారం మండలంలోని మందనపల్లి బస్ స్టేషన్ ఆవరణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలో కరెంటు, ఆర్టీసీ చార్జీలుే, రిజిస్ట్రేషన్ చార్జీలు పెరిగితే పట్టించుకునే నాధుడే కరువయ్యాడన్నారు .గ్రామాలలో ఇంటి పన్నులు అధికంగా పెంచారన్నారు. మద్యం తాగడం నేర్పింది సీఎం కేసీఆర్ మద్యం తాగి రోడ్డు మీద ప్రయాణం చేస్తుంటే పోలీసు శాఖ వారు అధికంగా జరిమానాలు వసూలు చేస్తూ సామాన్య మానవుని నడ్డి విరిచే విధంగా చూస్తున్నారని ఆరోపించారు. అంతకుముందు లక్ష రూపాయలతో ఏర్పాటు చేసిన బస్‌షెల్టర్‌ను ఆవయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సిరిగిరి విద్యాసాగర్ ,కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షుడు ఎజాజు, మాజీ పాల సెంటర్ చైర్మన్ గాజుల దశరథ, సింగిల్ విండో డైరెక్టర్ కట్టెగొమ్ముల సాగర్ రెడ్డి, కొల్లూరు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు శ్రీపాల్ రెడ్డి, మదనపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు ఉట్కూరి అంజయ్య ,మహిళా అధ్యక్షురాలు దీప, నాయకులు బిక్షపతి ,కరుణాకర్ ,గణేష్ తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్మీడియట్ ఎన్విరామెంట్ పరీక్షలు

నవతెలంగాణ- ఆలేరుటౌన్

ఇంటర్మీడియట్ విద్యార్థులకు ఎథిక్స్ ,ఉమెన్ వాల్యూస్, ఎన్విరామెంట్ పరీక్షలు ఆలేరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రెండు రోజులపాటు నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ చల్ల ప్రభాకర్ రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 4 , 6 తేదీలలో ఉదయం 10 గంటలనుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు నిర్వహించనున్నామని, విద్యార్థులు సకాలంలో హాజరు కావాలని పేర్కొన్నారు.

విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకోవాలి

నవతెలంగాణ-హుజూర్‌నగర్

విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని లక్ష్యసాధన కోసం ఉత్తమ ఫలితాల కోసం తమ సాధన సాగించాలని జనపాటి కృష్ణయ్య అన్నారు. శుక్రవారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ రెండవ సంవత్సరం విద్యార్థులకు నిర్వహించిన వీడుకోలు సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. క్రమశిక్షణతో కష్టపడి చదివినట్లయితే ఉన్నత విజయాలు సాధించవచ్చు అన్నారు. ఈ సమావేశానికి ఇన్‌చార్జి ప్రిన్సిపల్ వీడియోస్ ప్రసాద్, అధ్యక్షత వహించగా అధ్యాపకులు అరుణ బ్రహ్మాచారి, నరసింహారావు, నాగరాజు, హేమచంద్రారెడ్డి, సత్యం, మహేష్, రామ్మూర్తి, వీరన్న, నాగుల్, మీరా, ఉపేంద్ర, రాము, రాములు, నాగమణి, సృజన కుమార్, తిరుమల్‌రావు తదితరులు పాల్గొన్నారు.

దాతల సహకారం అభినందనీయం

నవతెలంగాణ-కోదాడరూరల్

పాఠశాల అభివృద్ధిలో దాతల సహకారం అభినందనీయమని నల్లబండగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోవిందు అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని నల్లబండగూడెం గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు గ్రామ వార్డు సభ్యులు కొల్లూరి శేషు విద్యుత్ విరాళంగా అందజేసిన సందర్భంగా దాతను అభినందిస్తూ మాట్లాడారు. పాఠశాలలో నూతనంగా ఏర్పాటు చేసిన సంపు నుండి నీటిని తోడ లేక ఇబ్బంది పడుతున్నారన్న సమస్యను దాత దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించి విద్యుత్ మోటార్ విరాళంగా అందజేశారన్నారు. మోటార్ ఇవ్వడంతో విద్యార్థులకు మంచి నీటి సౌకర్యంతో పాటు చెట్లకు నీళ్లు పెట్టేందుకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. అనంతరం దాతను ఘనంగా శాలువ, పూల మాలలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మోహన్‌రావు, కరుణ, శ్రీను, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన ప్రజాప్రతినిధులు

నవతెలంగాణ- నేరేడుచర్ల

నేరేడుచర్ల మత్స్య పారిశ్రామిక శాఖ చైర్మన్ యామిని వీరయ్య సరస్వతి కుమార్తె యామిని సాయికుమార్‌ల వివాహ రిసెప్షన్ శుక్రవారం పట్టణ ఎస్కేస్ ఫంక్షన్ హాల్లో నిర్వహించారు.శాసన మండలి వైస్ చైర్మెన్ బండ ప్రకాష్, ,బీఆర్ఎస్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్, హుజూర్‌నగర్ శాసనసభ్యులు శానంపూడి సైదిరెడ్డి , నియోజకవర్గ టిఆర్ఎస్ పార్టీ మాజీ ఇంచార్జ్ కాసోజు శంకరమ్మ పట్టణ టిఆర్ఎస్ అధ్యక్షురాలు చల్లా శ్రీ లతా రెడ్డితదితరులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

విద్యార్థులకు అవగాహనకార్యక్రమం

నవ తెలంగాణ -తిరుమలగిరి

జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం జిల్లా విద్యాశాఖాధికారి 2022-23 విద్యా సంవత్సరంలో 10వ తరగతి పరీక్షలు రాయబోతున్న విద్యార్థులకు పరీక్షలపై ఉన్న భయాన్ని , ఒత్తిడిని తొలగించేందుకు ప్రేరణ ,అవగాహనా కార్యక్రమం నేడు మండల కేంద్రంలోని (జనగాం రోడ్) ఎస్ ఎస్ ఆర్ ఫంక్షన్ హాల్ నందు ఉదయం 10గంటలకు నిర్వహించనున్నట్టు మండల విద్యాధికారి ఐ.శాంతయ్య శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఎమ్మెల్యే గాదరి కిశోర్ కుమార్,కలెక్టర్ వెంకట్రావు , ఎస్సీఈఆర్టీ డైరెక్టర్‌రాధారెడ్డి, జిల్లా విద్యాధికారి అశోక్ హాజరుకానున్నట్టు తెలిపారు.

మామిడాలలో రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమం

నవతెలంగాణ- తిరుమలగిరి

మండల పరిధిలోని మామిడాల గ్రామపంచాయతీ కార్యాలయంలో 2వ విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని శుక్రవారం ఎంపీపీ నేమురుగొమ్ముల స్నేహలత, వైస్ ఎంపీపీ బొడ్డు సుజాత సైదులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో, సిహెచ్ఓ మాలోతు బిచ్చు నాయక్, సర్పంచ్ బెడిద కరుణాకర్ ,క్యాంప్ డాక్టర్ సమత రాణీ,సూపర్ వైజర్ స్వరూప కుమారి, సంధ్యారాణి, పంచాయితీ కార్యదర్శి మధుకర్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ బానోత్ యాకూబ్ నాయక్, సరిత,రజిత,యశోద,ఎల్లేస్, ఆశ కార్యకర్తలు, అంగన్వాడీ టీచర్లు,గ్రామ ప్రజలు పాల్గన్నారు.



కాంట్రాక్టర్ల సమస్యల పరిష్కారానికి కృషి

- **ముస్సిపల్ కాంట్రాక్టర్స్ యూనియన్ నూతన అధ్యక్షులు సయ్యద్ జలీల్ పాషా**

నవ తెలంగాణ-సూర్యాపేట

సూర్యాపేట మున్సిపల్ పరిధిలోని మున్సిపల్ కాంట్రాక్టర్ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని మున్సిపల్ కాంట్రాక్టర్స్ యూనియన్ నూతన అధ్యక్షులు సయ్యద్ జలీల్ పాషా అన్నారు. శుక్రవారం స్థానిక కార్యాలయంలో జరిగిన సమావేశంలో 50 మంది కాంట్రాక్టర్ సభ్యులు జలీల్ పాషాను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. తన ఎన్నిక కు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం కాంట్రాక్టర్లు జలీల్ పాషా ను పూలమాలలు,శాలువలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో యూనియన్ సభ్యులు హలీం, బత్తుల సురేష్, మోత్కూరి సందీప్, వెంకట్ రాజు, బాబూజీ రావు, జాటోత్ రాజేష్ నాయక్, ఆరిఫ్, బొమ్మ సురేష్, భూక్య మహేష్, నాగు నాయక్, శివరాత్రి రవి, వీరయ్య, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

- **సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు రణపంగ కృష్ణ**

నవతెలంగాణ-పెన్‌పహాడ్

రాష్ట్రంలో అంగన్వాడీ ఉద్యోగుల సమస్యలు రోజురోజుకు పెరుగుతున్నాయని వీటిని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పరిష్కారం చేయాలని సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు రణపంగ కృష్ణ డిమాండ్ చేశారు. గత మూడు రోజుల నుండి సిఐటియు ఆధ్వర్యంలో వివిధ ఐసిడిఎస్ కేంద్రాలను పరిశీలించి ఆయన మాట్లాడుతూ నూతన జాతీయ విద్యా విధానం ద్వారా ఐసీడీఎస్ ను నిర్వీర్యం చేసి, పేద ప్రజలతో పాటు అంగన్వాడి ఉద్యోగుల ఉపాధికి నష్టం కలిగించే చర్యలు కేంద్ర ప్రభుత్వం చేస్తుందని అన్నారు. ఇంతటి ప్రమాదకరమైన నిర్ణయాలను రాష్ట్ర ప్రభుత్వం వ్యతిరేకించడం లేదని పైగా రాష్ట్రంలోనే వేగవంతంగా అమలు చేయాలని చూస్తుందన్నారు. తమ పరిధిలో ఉన్న అంగన్వాడి ఉద్యోగుల సమస్యలు కూడా రాష్ట్ర ప్రభుత్వం పరిష్కారం చేయడం లేదని విమర్శించారు. పర్మినెంట్ కాక, కనీస వేతనం లేక, పింఛన్లు రాక, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత లాంటి సౌకర్యాలు కల్పించడం లేదన్నారు.



సంవత్సరాల తరబడి టిఏ, డిఏలు ఇతర బిల్స్ చెల్లించడం లేదని వాపోయారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ దుర్గాదేవి, విజయ, లక్ష్మి, ఊర్మిళ, సుజాత, ఆయాలు, తదితరులు పాల్గొన్నారు.



గీత కార్మికుడికి ఎక్స్‌గ్రేషియా అందించాలి

నవతెలంగాణ-కోదాడరూరల్

గీత కార్మికుడికి ఎక్స్గ్రేషియా అందించాలి అని కౌండిన్య గౌడ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు ప్రముఖ న్యాయవాది కేఎల్ఎన్. ప్రసాద్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మండల పరిధిలోని కాపుగల్లు గ్రామంలో వృత్తిలో భాగంగా తాడిచెట్టు ఎక్కి కల్లు గీస్తుండగా ప్రమాదవశాత్తు జారిపడ్డ గీత కార్మికుడు కాసాని పుల్లయ్యను పరామర్శించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ గీత వృత్తిపై ఆధారపడి జీవిస్తున్న కాసాని పుల్లయ్యకు తక్షణమే ఎక్రేసియా అందించాలని దీనికి ఎక్సైజ్ అధికారులు సహకరించాలని కె ఎల్ ఎన్ ప్రసాద్ కోరారు. ఈ సందర్భంగా గీత కార్పొరేషన్ ద్వారా మెడికల్ ఖర్చులకు వచ్చే 15 వేల రూపాయలను వెంటనే అందజేస్తామని తెలిపారు. తన వంతు సహాయ సహకారం అందిస్తానని కేఎల్ఎన్ తెలిపారు. ఆయన వెంట స్థానిక టిఎప్టి అధ్యక్షుడు కాసాని వీరబాబు, మాజీ ఉపసర్పంచి కాసాని సత్యనారాయణ, కాసాని శ్రీను, బాలె బోయిన శ్రీనివాస్ గౌడ్, బాలెబోయిన నాగులు, కొండా వెంకయ్య, బాలెబోయిన రాజు, కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీలో అవకతవకలు జరక్కుండా చూసుకోవాలి

నవతెలంగాణ- చివ్వేంల

ఉపాధి హామీ పనిలో అవకతవకలు జరగకుండా జాగ్రత్తలు పాటించాలని ఎంపీడీవో లక్ష్మీ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను పరిశీలించి మాట్లాడారు. ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనల ప్రకారం పనులు చేయాలని సూచించారు.ఆమె వెంట ఏపీఓ నాగయ్య, ఫీల్డ్ అసిస్టెంట్ మల్లేష్ తదితరులు ఉన్నారు.

అభ్యాసన కరదీపికలు పంపిణీ

నవతెలంగాణ -నేరేడుచర్ల

నేరేడుచర్ల మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దిర్శించర్ల నందు పదవ తరగతి చదువుతున్న విద్యార్థునులకు అభ్యాస కరదీపికలను ప్రధానోపాధ్యాయులు బట్టు మధు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పదో తరగతి విద్యార్థులకు పరీక్షలు నెలరోజులు మాత్రమే ఉన్నందున సమయాన్ని సద్వినియోగం చేసుకొని ప్రణాళికాయుతంగా చదివి వందశాతం ఉత్తీర్ణతతో పాటు మంచి జీపీఏతో ఉత్తీర్ణులవ్వాలని జిల్లా కలెక్టర్ చే జారీ చేయబడిన సందేశ లేఖలను తల్లిదండ్రులకు విద్యార్థులకు ఉపాధ్యాయులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జి శ్రీదేవి, వి శ్రీనివాసరావు,ఎ అశోక్ కుమార్, ఎస్ విజయ్ కుమార్‌ఎం, యాదగిరి, సభియ, గుండు శ్రీనివాస్ కృష్ణయ్య పాల్గొన్నారు.

4న గ్రామ పంచాయతీల అభివృద్ధి పనులను పరిశీలనకు రానున్న సెంట్రల్ సర్వీస్ ఆఫీసర్లు

నవతెలంగాణ -నేరేడుచర్ల

సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మండలంలో ఈనెల 4 నుండి 10వ తేదీ వరకు 7 రోజులపాటు ఇండియన్ స్టాటిస్టికల్ సర్వీస్ మరియు ఇండియన్ ఎకనామికల్ సర్వీస్ చెందిన సెంట్రల్ సర్వీస్ అధికారులు మండల వ్యాప్తంగా ఉన్న అన్ని గ్రామ పంచాయితీలలో అభివృద్ధి పనులను, అమలవుతున్న సంక్షేమ పథకాలను పరిశీలిస్తారని, మొదటగా బోడల్దిన్న గ్రామంతో కార్యక్రమం మొదలవుతుందని మండల పరిషత్ అభివృద్ధి అధికారి పి శంకరయ్య పత్రిక ప్రకటనలో తెలిపారు.

మృతుల కుటుంబాలను పరామర్శించిన మాజీ మంత్రి

నవతెలంగాణ-పెన్ పహాడ్

మండల కేంద్రంలో మరియు మండల పరిధిలోని దుబ్బతండా, గాజులమల్కాపురం, చీదెళ్ళ గ్రామాల్లో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన కాంగ్రెస్ కార్యకర్తల కుటుంబాలను మాజీ మంత్రి, ఏఐసీసీ కమిటీ సభ్యులు రాంరెడ్డి దామోదర్ రెడ్డి శుక్రవారం పరామర్శించారు. అదేవిధంగా లింగాల గ్రామంలోని కాంగ్రెస్ సీనియర్ నాయకులు సలిగంటి బ్రహ్మయ్య సతీమణి సత్యమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబాన్ని కూడా పరామర్శించారు అంతకుముందు దుపహాడ్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు పబ్బతి కోటేశ్వరరావు ఆయన సతీమణి శ్రీదేవి గురువారం రోడ్డు ప్రమాదానికి గురికాగా వారిని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తూముల సురేష్ రావు, నాయకులు వేనారెడ్డి, నారాయణ ప్రవీణ్ రెడ్డి, పెద్ద పోలు వెంకటేశ్వర్లు, దొంగరి జనార్ధన్, సైదులు, సునీల్, గాంధీ, చంద్రం, శివ నాయక్, రాంబాబు, కేశవులు జామ నాయక్, తదితరులు పాల్గొన్నారు.



90 నిమిషాలో పిల్లల జీవితాల దశ, దిశలో మార్పు

- **పబ్లిక్ క్లబ్ కార్యదర్శి పెద్దిరెడ్డి గణేష్**

నవ తెలంగాణ-సూర్యాపేట

పిల్లలను సరిగా పెంచి వారిని బాధ్యతగల పౌరులుగా తీర్చిదిద్దడం ఎలా అన్న అంశంపై నిర్వహించే 90 నిమిషాల ప్రసంగ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని పబ్లిక్ క్లబ్ కార్యదర్శి పెద్దిరెడ్డి గణేష్ తెలిపారు. శుక్రవారం స్థానిక పబ్లిక్ క్లబ్ లో జరిగిన సమావేశంలో కర పత్రాన్ని విడుదల చేసిన అనంతరం ఆయన మాట్లాడారు. ఈ నెల 5న ఆదివారం సాయంత్రం 6 గంటలకి స్థానిక పబ్లిక్ క్లబ్ ఆవరణలో ప్రముఖ మోటి వేషనల్ స్పీకర్ ఐఏఎస్ ట్రైనర్ ఆకెళ్ళరాఘవేంద్ర "గుడ్ పే రెంటింగ్""అనగా పిల్లలను సక్రమంగా పెంచడం ఎలా? అన్న అంశంపై 90 నిమిషాలు ప్రసంగించ నున్నారని ఆయన వివరించారు. ఈ ప్రసంగం ద్వారా ఈ నవీన సాంకేతిక ప్రపంచంలో పిల్లలను సరిగా పెంచి వారిని బాధ్యతగల పౌరులుగా తీర్చిదిద్దడం ఎలా అన్న అంశంపై ఎన్నో సాంకేతిక అంశాలు మెలకువలు తెలుసుకునే అవకాశం ఉందని పేర్కొన్నారు.పబ్లిక్ క్లబ్ కార్యక్రమాల్లో భాగంగా ప్రజాహిత కార్యక్రమాలు కూడా చేపట్టాలని, పౌరులందరికీ అవసరమైన కార్యక్రమాలను ముందు ముందు ఏర్పాటుచేసి సూర్యాపేట ప్రజల మన్ననలు పొందుతామని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంత్రి గుంట కండ్ల జగదీశ్ రెడ్డి హాజరుకానున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల కరస్పాండెంట్లు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు విధిగా పాల్గొని ఈ కార్యక్రమం విజయవంతం చేయాలని పబ్లిక్ క్లబ్ కార్యవర్గం పక్షాన ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో సంయుక్త కార్యదర్శి దాసరి శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులు చిలుముల సునీల్ రెడ్డి, భువనగిరి భాస్కర్, కొక్కిరేరి సత్యనారాయణ ,కౌన్సిలర్ తాహెర్ పాషా,గుండపనేని కిరణ్,తదితరులు పాల్గొన్నారు.

బిజినెస్

11 మంది మహిళా ఔత్సాహికవేత్తలకు మద్దతు

- 'లెవల్ అప్' ప్రోగ్రాం మద్దతు



హైదరాబాద్ : దేశంలోని ప్రముఖ కోవర్కింగ్ కమ్యూనిటీలలో ఒకటైన 91 స్ప్రింగ్ బోర్డ్, గూగుల్ ఫర్ స్టార్టప్స్ (జీఎఫ్ఎస్) భాగస్వామ్యంలో హైదరాబాద్ నుండి 11 మంది మహిళా పారిశ్రామికవేత్తలకు మద్దతును ఇస్తున్నట్లు ఇరు సంస్థలు తెలిపాయి. తమ 'లెవల్ అప్' ప్రోగ్రామ్ మొదటి గ్రూప్ కోసం వీరిని ఎంపిక చేసినట్లు పేర్కొన్నాయి. ఇది దేశవ్యాప్త వర్చువల్ యాక్సిలరేటర్ ప్రోగ్రామని 91 స్ప్రింగ్ బోర్డ్ తెలిపింది. ఇది మహిళా పారిశ్రామికవేత్తలు తమ స్టార్టప్‌లకు నిధులు సమకూర్చు డానికి, వారు తమ వ్యాపారాలను పెంచుకోవడానికి వీలు కల్పిస్తుం దని పేర్కొంది. ఈ మహిళా పారిశ్రామికవేత్తలు ఆరోగ్య సంరక్షణ, విద్య, పర్యావరణం, సాఫ్ట్ వేర్, ఇంటర్నెట్, రవాణా, ఇతర పరిశ్రమల రంగాలలో టెక్ వ్యాపారాలను నడుపుతున్నారని 91 స్ప్రింగ్ బోర్డ్ సీఈఓ ఆనంద్ వేమూరి తెలిపారు.

ప్రయివేటు వినిమయంతో వృద్ధి

- యూనియన్ అసెట్ మేనేజ్‌మెంట్ అంచనా

హైదరాబాద్ : ప్రయివేటు వినిమయం, ప్రభుత్వ పెట్టుబడులు పెరగడం ద్వారా రాబోయే ఏళ్లలో భారత ఆర్థికాభివృద్ధి రేటు పెరగనుందని యూనియన్ ఎస్సెట్ మేనేజ్‌మెంట్ ఈక్విటీ కో-హెడ్స్ సంజయ్ బెంబాల్కర్, హార్దిక్ బోరాలు పేర్కొన్నారు. వచ్చే రెండు దశాబ్దాలు ఈ రెండే వృద్ధికి ప్రధాన ఇంధనంగా ఉండనున్నాయన్నారు. 55 శాతం పైగా జీడీపి ప్రయివేటు వినియోగం ద్వారానే వస్తుందన్నారు. కార్లను సొంతం చేసుకోవడం, విద్యుత్ వినియోగం, ఇంటర్నెట్ వాడకం ద్వారా ప్రయివేటు, ప్రభుత్వ పెట్టుబడులు పెరగనున్నాయన్నారు.

ఫైబ్ ఏడో వార్షికోత్సవం

నవతెలంగాణ-హైదరాబాద్

భారతదేశంలో వినియోగదారులకు రుణాన్ని అందించే అతి పెద్ద యాప్ ఫైబ్ 7వ వార్షికోత్సవంలోకి ప్రవేశించి. వినియోగదారులకు కంపెనీ రూ.10,000 కోట్ల విలువైన 4 మిలియన్ల రుణాలను వితరణ చేసింది. ఈసందర్భంగా ఫైబ్ సహ- వ్యవస్థాపకుడు, సీఈఓ అక్షయ్ మెహ్రోత్రా మాట్లాడుతూ... యువ వర్కింగ్ ప్రొఫెషనల్స్ కు నగదు రుణాలు ఇచ్చే అంశంలో తాము తమ కస్టమర్-ఫస్ట్ ఫిలాసఫీకి కట్టుబడి ఉన్నందుకు ఫైబ్ లో తాము గర్విస్తున్నామన్నారు. వినియోగదారుని డేటాకు మెరుగైన సాంకేతికత, భద్రతను అందించేందుకు తాము చేస్తున్న నిరంతర ప్రయత్నాలు ఈ కొత్త యాప్ లాంచ్ ద్వారా మరింత మెరుగు పరచబడతాయన్నారు. ఈ కొత్త యాప్ విడుదల చేసిన ఫైబ సహ- వ్యవస్థాపకుడు, సీఎఫ్ఎ ఆశిష్ గోయల్ మాట్లాడుతూ... తమ వినియోగదారులకు ఆర్థిక సేవలను సులభంగా అందుబాటులోకి తీసుకు రావడమే తమ ప్రధాన లక్ష్యమన్నారు.

రూ.199 మహిళలకు విటమిన్ డి పరిక్షలు

- అపోలో డయాగ్నోస్టిక్స్ తో జతకట్టిన హార్లిక్స్ ఉమెన్స్ ప్లస్

నవతెలంగాణ-హైదరాబాద్

ఎముకల ఆరోగ్యాన్ని కాపాడుకోవడంలో విటమిన్ డి ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించేందుకు హెచుఎల్ వారి హార్లిక్స్ ఉమెన్స్ ప్లస్ దేశ వ్యాప్తంగా అపోలో డయాగ్నోస్టిక్స్ తో భాగస్వా మ్యాన్ని కుదుర్చుకుంది. ఈసందర్భంగా హిందుస్థాన్ యూనిలీవర్ లిమిటెడ్ న్యూట్రిషన్ విభాగం ఉపాధ్యక్షుడు కృష్ణన్ సుందరం మాట్లాడుతూ... భారతదేశంలో విటమిన్ డి లోపం చాలా సాధారణమైన విషయం కాగా, ఈ సమస్య గురించి అందరిలో అవగాహన చాలా తక్కువగా ఉందన్నారు. రూ.199లకే మహిళలు విటమిన్ డి లోపాన్ని పరీక్షించుకునేందుకు, వారి ఎముకల ఆరోగ్యాన్ని ఎలా కాపాడుకోవాలనే దానిపై మరింత సమాచారాన్ని పొందేందుకు అనుమతిస్తుందన్నారు.

వేయి ఉద్యోగాల వరకు సృష్టించడమే యూపీఎస్ లక్ష్యం

నవతెలంగాణ-హైదరాబాద్

యూపీఎస్ భారతదేశంలో దాని సాంకేతిక కేంద్రాల నెట్వర్క్ ను విస్తరించడానికి 15-20 మిలియన్ల మధ్య వ్యూహాత్మక పెట్టుబడిని చేస్తోంది. ఈ కేంద్రాలు యూఎస్, యూరోప్ లో ఇన్-హౌస్ సాంకేతిక అభివృద్ధికి బాధ్యత ఉన్న యూపీఎస్ సాంకేతిక బృందాల ఉనికిని పూరిస్తాయి. యూపీఎస్ ఈ కేంద్రాల ద్వారా దేశీయ ఉద్యోగ సృష్టికి కట్టుబడి ఉంది. 2025 చివరికి కనీసం 1,000 ఉద్యోగుల వరకు తీసుకోడాన్ని లక్ష్యంగా చేసుకుంది. ఈసందర్భంగా యూపీ ఎస్ ఈవీపీ, చీఫ్ డిజిటల్, సాంకేతిక అధికారి బాల సుబ్రమణియన్ మాట్లాడుతూ.. యూపీఎస్ భారతదేశానికి కట్టుబడి ఉందన్నారు.

ఇండియా బుక్ఆఫ్ రికార్డ్స్‌కి నెక్సాన్ ఈవీ

నవతెలంగాణ-హైదరాబాద్

భారతదేశపు ప్రముఖ ఆటోమొబైల్ తయారీదారు, దేశంలో ఈవీ పరిణామానికి మార్గదర్శకుడైన టాటా మోటార్స్, అత్యంత విశ్వసనీయ, డ్రివెన్ ఈవీ - నెక్సాన్ ఈవీ ఒక ఈవీ వేగవంతమైన కాశ్మీర్ నుంచి కన్యాకుమారి డ్రైవ్ ను కవర్ చేయడం ద్వారా ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ లో విజయవంతంగా ప్రవే శించిందని గర్వంగా ప్రకటించింది. ఈసం దర్భంగా టాటా మోటార్స్ ప్యాసింజర్ వెహి కల్స్ లిమిటెడ్, టాటా ప్యాసింజర్ ఎలక్ట్రిక్ మొబిలిటీ లిమిటెడ్ ఎండీ శైలేష్ చంద్ర మాట్లాడుతూ... దేశవ్యాప్తంగా గొప్ప ఛార్జింగ్ మౌలిక సదుపాయాల లభ్యతకు ఈ విజయం నిదర్శనమన్నారు. దేశవ్యాప్తంగా టాటా పవర్ ఉనికిని మరింత బలోపేతం చేసిందని తెలిపారు. 75కేఎంఎస్ -100కేఎంఎస్ మధ్య క్రమ వ్యవధిలో ఫాస్ట్ ఛార్జింగ్ స్టేషన్ ఉందని, ఇది భారతదేశ ఈవీ పర్యావరణ వ్యవస్థకు గొప్ప ఫీట్ అన్నారు.

దక్షిణాదిలో విస్తరించిన లుపిన్ డయాగ్నోస్టిక్స్

నవతెలంగాణ-హైదరాబాద్

అంతర్జాతీయంగా ఫార్మా రంగంలో అగ్రగామి సంస్థ లుపిన్ లిమిటెడ్ (లుపిన్) దక్షిణాది విస్తరణలో భాగంగా తమ నూతన ప్రాంతీయ రెఫరెన్స్ లేబరేటరీని హైదరాబాద్ లో ఏర్పాటు చేసినట్లు వెల్లడించింది. ఈ రీజనల్ రెఫరెన్స్ లేబరేటరీ, లుపిన్ డయాగ్నోస్టిక్స్ ప్రస్తుత నెట్వర్క్ దేశవ్యాప్తంగా 380కు పైగా లుపి మిత్రా (లుపిన్ ఫ్రాంచైజీ కలెక్షన్ కేంద్రాలు), 23 లేబరేటరీలకు జోడించడం జరుగుతుంది. నివారణ ఆరోగ్య సంరక్షణ ప్రతి ఒక్కరికీ చేరువ చేయడంతో పాటుగా అందుబాటు ధరలలో ఉంచడానికి లుపిన్ డయాగ్నోస్టిక్స్ కట్టుబడింది. ఈ లేబరేటరీ ప్రారంభంతో, లుపిన్ డయాగ్నోస్టిక్స్ అత్యధిక నాణ్యత కలిగిన, ఆధారపడతగిన డయాగ్నోస్టిక్ సేవలను హైదరాబాద్ పాటుగా చుట్టుపక్కల నగరాల వినియోగదారులకు అందించనుంది. "దేశవ్యాప్తంగా వ్యక్తులతో పాటుగా కుటుంబాలకు సైతం అందుబాటు. ధరలలో ఆరోగ్య సంరక్షణ సేవలను అందించాలనే మా లక్ష్యాన్ని కొనసాగిస్తుండటం పట్ల సంతోషంగా ఉన్నాము". అని లుపిన్ డయాగ్నోస్టిక్స్ సీఈఓ రవీంద్రకుమార్ అన్నారు.

అమేజాన్ సూపర్ వేల్యూ డేస్‌తో హెూలీ సంబరాలు

నవతెలంగాణ-హైదరాబాద్

తమ పరిపూర్ణమైన హెూలీ పార్టీని నెరవేర్చడానికి అమేజాన్ ఫ్రెష్ పై సూపర్ వేల్యూ డేస్ సమయంలో కస్టమర్స్ తమ షాపింగ్ అవసరాలకు 45% వరకు డిస్కౌంట్ పొందవచ్చు. నిత్యావసరాలు, ఇంకా ఎన్నో వాటి పై ఆఫర్స్ తో కస్టమర్స్ 1 నుండి 7 మార్చి వరకు షాపింగ్ అందుబాటులో ఉంటుంది. తమ మొదటి అమేజాన్ ఫ్రెష్ ఆర్డర్ పై ప్రైమ్ కస్టమర్స్ రూ 250 వరకు, రెగ్యులర్ అమేజాన్ కస్టమర్స్ రూ. 200 వరకు క్యాష్ బ్యాక్ ను పొందవచ్చు. ఐసీఐసీఐ క్రెడిట్ - డెబిట్ కార్డ్ కనీస కొనుగోలుకు రూ 2,500 , డిస్కౌంట్స్ రూ 300 వరకు 4 నుండి 7 మార్చి 2023 వరకు తక్షణ డిస్కౌంట్ పొందవచ్చు.

పారిశ్రామిక వాడలో అందని వైద్యం

ఈఎస్ఐ దవాఖానా జాడేదీ..

- 60 వేల మంది కార్మికులు.. 400 పైగా పరిశ్రమలు
- బొల్లారంలో స్థల సేకరణ.. భవన నిర్మాణం పట్ల అశ్రద్ధ
- డిస్పెన్సరీల్లో వైద్య పరీక్షల్లేవ్..మందుగోలి కరువు
- 100 పడకల ఆస్పత్రి నిర్మించాలని సీఐటీయూ పోరాటాలు

నవతెలంగాణ- మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

తెలంగాణ మెడికల్ హబ్‌గా మారుతుంది. అత్యాధునిక ఆస్పత్రులు, వైద్య కళాశాలలు విస్తరిస్తున్నాయి.. అయితే, పారిశ్రామిక వాడల్లో కార్మికులకు ఉచిత వైద్యం అందని ద్రాక్షలా మారింది. ఇక్కడ వేలాది మంది కార్మికులు, కుటుంబ సభ్యులు నివసిస్తున్నారు. జబ్బు చేస్తే మెరుగైన వైద్యం అందే పరిస్థితి లేదు. డిస్పెన్సరీల్లో మందుగోలి సైతం దొరకదని ఆవేదన చెందుతున్నారు. అత్యాధునిక సౌకర్యాలతో 100 పడకల ఈఎస్ఐ ఆస్పత్రి నిర్మించాలని కార్మికులు డిమాండ్ చేస్తున్నారు.

సంగారెడ్డి జిల్లాలో పటాన్‌చెరు, ఐడీఏ బొల్లారం, బొంతపల్లి, గడ్డపోతారం, ఖాజీపల్లి పారిశ్రామిక వాడలుగా విస్తరించాయి. ఈ ప్రాంతంలో సుమారు 400కి పైగా వివిధ రకాల పరిశ్రమలు ఉన్నాయి. వీటిల్లో దేశంలోని అన్ని రాష్ట్రాలకు చెందిన 60 వేల మంది కార్మికులు పనిచేస్తున్నారు. మహారాష్ట్ర, బీహార్, జార్ఖండ్, ఛత్తీస్‌గఢ్, బెంగాల్, కర్నాటక, తమిళనాడు, ఏపీతో పాటు తెలంగాణలోని వివిధ జిల్లాల నుంచి వలసొచ్చిన కార్మికులున్నారు. ఈ ప్రాంతంలో ఈఎస్ఐ ఆస్పత్రి లేకపోవడంతో కార్మికులకు అత్యవసర సమయాల్లో వైద్యం అందడం లేదు. పరిశ్రమల్లో నిత్యం పొల్యూషన్ మధ్య పనిచేయడం, కుటుంబాలు ఆ ప్రాంతంలోనే నివసించడం వల్ల అనారోగ్యానికి గురవుతున్నారు. కెమికల్, ఫార్మా, ఇతర పరిశ్రమల్లో ప్రమాదాలు తరచూ జరగడంతో కార్మికులు గాయాలపాలవుతున్నారు. సరైన సమయానికి వైద్యమందక జనవరి మాసంలో జరిగిన ప్రమాదాల్లోనే ఆరుగురు కార్మికులు చనిపోయారు. ఇటీవల కాలంలో గడ్డపోతారం, బొల్లారం, బొంతపల్లి, పటాన్‌చెరు, ఖాజీపల్లిలో వివిధ పరిశ్రమల్లో 58 అగ్ని ప్రమాదాలు జరిగాయి. వీటిల్లో 45 మంది కార్మికులు చనిపోయారు. 161 మంది గాయపడ్డారు. అత్యవసర వైద్యమందకపోవడం వల్ల కొందరు చనిపోయారు. స్థానికంగా ఈఎస్ఐ ఆస్పత్రి నిర్మించాలని కార్మికులు కోరుతున్నారు. వంద పడకల ఆస్పత్రి నిర్మించాలని సీఐటీయూ అనేక పోరాటాలు చేసింది.



100 పడకల ఆస్పత్రి అవసరం

పారిశ్రామిక వాడలో 60 వేల మంది కార్మికులు పనిచేస్తున్నారు. వీరి కుటుంబ సభ్యులతో కలిసి లక్షకు పైగా కార్మిక జనాభా ఉంది. కార్మికుల కోసం బొల్లారంలో ఈఎస్ఐ ఆస్పత్రి నిర్మాణం చేయాలని స్థలం సేకరించారు. మూడేండ్లు కావస్తున్నా ఆస్పత్రి నిర్మించలేదు.

కనీసం పునాది కూడా తవ్వలేదు. స్థానికంగా మెరుగైన వైద్యం అందించేందుకు బొల్లారంలో వంద పడకల ఆస్పత్రి నిర్మించాలని కార్మికులు డిమాండ్ చేస్తున్నారు. సిటీస్కానింగ్, ఎంఆర్ఐ, ఇతర వైద్య పరీక్షలు, ఆపరేషన్లు, అత్యవసర వైద్యం, 24 గంటలు డాక్టర్లు, సిబ్బంది, అంబులెన్స్, అవసరమైన మందుల సౌకర్యం అందుబాటులో ఉంచి మెరుగైన వైద్యం అందించాలని కోరుతున్నారు.

మొక్కుబడి డిస్పెన్సరీలు

కార్మికులకు వైద్యం అందించేందుకు ఈఎస్ఐ డిస్పెన్సరీలు పెట్టారు. బొంతపల్లిలో శిథిలావస్థలో ఉన్న అద్దె ఇంట్లో డిస్పెన్సరీ నడుస్తోంది. ఎప్పుడు కూలుద్దో అన్న టెన్షన్‌లో వైద్య సిబ్బంది ఉంటున్నారు. మరో డిస్పెన్సరీ రంగారెడ్డి జిల్లా బాచుపల్లిలో ఉంది. అక్కడికి సంగారెడ్డి జిల్లాలోని బొల్లారం, ఇతర కార్మికులు వెళ్లి వైద్యం చేయించుకోవాలంటే ఇబ్బందిగా ఉందంటున్నారు. బాచుపల్లిలో ఉన్న డిస్పెన్సరీని బొల్లారానికి మార్చాలని కార్మికులు, సీఐటీయూ ఎప్పటి నుంచో పోరాడుతున్నాయి. అత్యవసర పరిస్థితిలో సనత్‌నగర్‌లో ఉన్న ఆస్పత్రికి వెళ్లితే ఇన్‌పేషెంట్లకు మాత్రమే వైద్యం అందుతోంది.

వంద పడకల ఆస్పత్రి నిర్మించాలి



పారిశ్రామిక వాడల్లో ఉన్న కార్మికులకు మెరుగైన వైద్య సదుపాయాల కోసం బొల్లారంలో అత్యాధునిక సదుపాయాలతో వంద పడకల ఈఎస్ఐ ఆస్పత్రి నిర్మించాలి. ఆస్పత్రి కోసం గతంలోనే స్థలం సేకరించారు. నిర్మాణం గురించి పట్టించుకోవడంలేదు. ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావుకు అనేకసార్లు లేఖలు రాశాం. విన్నతిపత్రాలిచ్చాం. పారిశ్రామిక ప్రాంతంలో రోడ్లు అధ్వానంగా ఉండటం వల్ల అత్యవసర వైద్యం కోసం దూరం వెళ్లాల్సి వస్తే ఇబ్బందులు కల్గుతున్నాయి.

- కె.రాజయ్య- సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు

ఈఎస్ఐ ఆస్పత్రి లేక అవస్థలు



ఈఎస్ఐ ఆస్పత్రి లేకపోవడం వల్ల ఇబ్బందులు పడుతున్నాం. అనారోగ్యం పాలైతే డిస్పెన్సరీకి వెళ్తే గోలీలిచ్చి పంపుతున్నారు. బాచుపల్లికి వెళ్లి రావాలంటే ఇబ్బందిగా ఉంది. బొల్లారంలో ఈఎస్ఐ ఆస్పత్రి నిర్మించి వైద్యం అందుబాటులోకి తేవాలి.

- కార్మికుడు ఉమేష్- బొల్లారం

ఇంటర్ విద్యార్థుల కోసం టెలీ మానస్

- పరీక్షల పట్ల ఒత్తిడి ఉంటే ఫోన్ చేయండి
- టోల్‌ఫ్రీ నెంబర్ 14416
- 24 గంటలూ అందుబాటులో : నవీన్ మిట్టల్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలోని ఇంటర్ విద్యార్థుల్లో పరీక్షల పట్ల భయాన్ని, ఒత్తిడిని పోగొట్టేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. సైకాలజిస్టులు, సైకియాట్రిస్టులను నియమించింది. 24 గంటలూ విద్యార్థులకు టెలీ మెంటల్ హెల్త్ అసిస్టెన్స్ అండ్ నెట్‌వర్కింగ్ అక్రాస్ ద స్టేట్స్ (టెలీ మానస్)ను ఇంటర్ బోర్డు అందుబాటులోకి తెచ్చింది. ఇటీవలి కాలంలో ఇంటర్ విద్యార్థులు ఒత్తిడిని తట్టుకోలేక ఆత్మహత్యలకు పాల్పడుతున్న విషయం తెలిసిందే.

ఈ మేరకు ఇంటర్ బోర్డు కార్యదర్శి నవీన్ మిట్టల్ శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఇంటర్ వార్షిక, అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలతోపాటు ఫలితాలు వెల్లడించేంత వరకు ఈ సేవలు అందుబాటులో ఉంటాయని వివరించారు. విద్యార్థులెవరైనా పరీక్షల పట్ల భయం, ఒత్తిడి లేదంటే ఇంటర్ విద్యకు సంబంధించిన ఇతర ఏదైనా సమస్యలుంటే సైకాలజిస్టులు, సైకియాట్రిస్టుల దృష్టికి తీసుకొస్తే కౌన్సిలింగ్ అందిస్తారని తెలిపారు. ఇది ఉచితంగా అందించే సేవలని స్పష్టం చేశారు. టెలీ మానస్ టోల్‌ఫ్రీనెంబర్ 14416కు ఫోన్ చేయాలని కోరారు. టెలీ మానస్ సేవలు కౌన్సిలింగ్, సైకో సోషల్ సపోర్టు అందిస్తుందని పేర్కొన్నారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో డిస్ట్రిక్ట్ మెంటల్ హెల్త్ క్లినిక్‌ల ద్వారా ఉచితంగా సైకియాట్రిక్ సేవలు అందుబాటులో ఉంటాయని వివరించారు. విద్యార్థులు, తల్లిదండ్రులు ఈ సేవలను వినియోగించుకోవాలని సూచించారు.

ఇంటర్ పరీక్షలను విజయవంతంగా నిర్వహిద్దాం : మంత్రి సబిత

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో ఈనెల 15 నుంచి ప్రారంభమయ్యే ఇంటర్ వార్షిక పరీక్షలను విజయవంతంగా నిర్వహించడానికి ప్రభుత్వం అన్ని విధాలుగా చర్యలు చేపట్టిందని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి పి సబితా ఇంద్రారెడ్డి తెలిపారు. శుక్రవారం మంత్రిని హైదరాబాద్‌లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ కళాశాలల కాంట్రాక్టు లెక్చరర్ల సంఘం (టీఎస్‌జీసీసీఎల్ఏ-475) రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు జి రమణారెడ్డి, డాక్టర్ కొప్పిశెట్టి సురేష్ కలిశారు. గతనెలలో ప్రారంభమై ఈనెల రెండో తేదీ వరకు ఇంటర్ బోర్డు నిర్వహించిన జనరల్, ఒకేషనల్ కోర్సుల ప్రాక్టికల్ పరీక్షలు విజయవంతంగా ముగిశాయని తెలిపారు. ఈ నేపథ్యంలో తమ సంఘం నుంచి మంత్రిని కలిసి ధన్యవాదాలు ప్రకటించారు. ఈనెల 15 నుంచి జరిగే ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సర వార్షిక పరీక్షల నిర్వహణలో ప్రభుత్వం తరపున అధ్యాపకులకు అన్ని విధాలుగా అండగా ఉంటామని సబితా ఇంద్రారెడ్డి హామీ ఇచ్చారని తెలిపారు. కాంట్రాక్టు అధ్యాపకుల క్రమబద్ధీకరణకు సంబంధించిన అన్ని విషయాల్లో ముఖ్యమంత్రి కేసీఆర్, రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని ప్రకటించారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సమావేశాలు

- ప్రజాసంఘాల నిర్ణయం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా ఈనెల 10,11 తేదీల్లో మండల కేంద్రాల్లో, 14,15 తేదీల్లో జిల్లా కేంద్రాల్లో ప్రదర్శనలు, సభలు, సమావేశాలు నిర్వహించాలని ప్రజాసంఘాలు నిర్ణయించాయి. శుక్రవారం హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి, సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి జె వెంకటేశ్, తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి సాగర్, ఏఐఏడబ్ల్యూయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు బొప్పని పద్మ, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు ఆర్ఎల్ మూర్తి, టి నాగరాజు, డీవైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు కోట రమేష్, ఆనగంటి వెంకటేశ్, ఐద్వా రాష్ట్ర అధ్యక్షులు అరుణజ్యోతి, ఉపాధ్యక్షులు ఆశాలత మాట్లాడారు. ఆ సభలు, సమావేశాలను విజయవంతం చేయాలని కోరారు.

పగటి కలగానే మిగులుతుంది..

బీజేపీకి కేరళలో చోటు లేదు : సీపీఐ(ఎం), కాంగ్రెస్

- ఇక్కడి ప్రజలు రాజకీయంగా చైతన్యవంతులు : ఐయుఎంఎల్

న్యూఢిల్లీ : మూడు ఈశాన్య రాష్ట్రాల ఎన్నికల ఫలితాల నేపథ్యంలో ప్రధాని మోడీ చేసిన ప్రసంగం రాజకీయంగా తీవ్ర కలకలం రేపింది. న్యూఢిల్లీలో జరిగిన విజయోత్సవ ర్యాలీలో మాట్లాడుతూ, కేరళలో బీజేపీ కూటమి అధికారంలోకి రావటం తన కలగా ప్రధాని చెప్పుకొచ్చారు. అయితే కేరళకు సంబంధించి ఆయన కల..కలగానే మిగిలిపోతుం దని సీపీఐ(ఎం), కాంగ్రెస్, ఐయుఎంఎల్ పార్టీలు స్పందించాయి. ఎన్డీయే అధికార రాష్ట్రాల జాబితాలో కేరళ చేరదని, క్షేత్రస్థాయిలో అలాంటి అవకాశమే లేదని శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ ఆ పార్టీల నాయకులు వ్యాఖ్యానించారు. సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో ఎం.ఎ.బేబీ మాట్లాడు తూ, "ప్రధాని మోడీదంతా పగటి కల. కాషాయ పార్టీకి ఒక్క విషయం ఇక్కడ గుర్తుచేయాలి. కేరళలో ఆ పార్టీకి ఉన్న ఒకే ఒక్క స్థానం 2021 అసెంబ్లీ ఎన్నికల్లో పోయింది. ఆ స్థానాన్ని లెఫ్ట్ ఫ్రంట్ కైవసం చేసుకుంది. కేరళలో బీజేపీ పరిస్థితి అత్యంత దయ నీయంగా ఉంది. దీనినిబట్టే ప్రధాని మోడీ కల.. నెరవేరే అవకాశమే కేరళలో లేదు" అని వివరించారు. కేరళ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు వి.డి.సతీశన్ మాట్లాడుతూ, "కేరళలో బీజేపీ అధికారంలోకి వచ్చే అవకాశమే లేదు. ఎందుకంటే ఫాసిస్టు, ఫ్యూడల్ భావజాలానికి ఇక్కడి ప్రజలు మొదట్నుంచీ వ్యతిరేకం. బీజేపీ రాజకయాలకు ఇక్కడ స్థానమే లేదు. మతతత్వ శక్తులకు కేరళ ప్రజలు చోటివ్వరు. బీజేపీని అడ్డుకునేందుకు కాంగ్రెస్, యుడీఎఫ్ ఎప్పుడూ ముందుంటుంది" అని అన్నారు. కాంగ్రెస్ మిత్ర పక్షం 'ఐయుఎంఎల్' కూడా ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేసింది. "క్షేత్రస్థాయిలో వాస్తవ పరిస్థితిపై ప్రధాని మోడీకి అవగాహన లేదు. మతతత్వ శక్తులు ఎన్నోమార్లు ఇక్కడ రాజకీయంగా గెలవడానికి ప్రయత్నించాయి. కానీ ఎన్నడూ అది సాధ్యపడలేదు. ఎందుకంటే ఇక్కడి ప్రజలు రాజకీయంగా చైతన్య వంతులు" అని ఐయుఎంఎల్ నాయకుడు ఎం.కె. మునీర్ అన్నారు. త్రిపుర, మేఘాలయ, నాగాలాండ్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలపై ప్రధాని మోడీ చేసిన ప్రసంగం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. మైనార్టీల మద్దతుతో మూడు రాష్ట్రాల్లో బీజేపీ తన స్థానాన్ని ఎలాగైతే బలపర్చుకుందో, అలాగే కేరళలోనూ జరుగుతుందన్నారు.

అగ్రి ఎక్స్‌ఫో రైతులకు ఎంతో మేలు

- ప్రారంభోత్సవంలో మంత్రి నిరంజన్‌రెడ్డి

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్



అగ్రి ఎక్స్‌పో నిర్వహించడం ద్వారా రైతులకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి అభిప్రాయపడ్డారు. శుక్రవారం హైదరాబాద్‌లో మూడు రోజులపాటు జరగనున్న అగ్రి ఎక్స్‌పో మంత్రి ప్రారంభించారు. దేశ నలుమూలలకు చెందిన 150కి పైగా ఎగ్జిబిటర్లు, 30 వేల మంది సందర్శకులు హాజరవుతారని తెలిపారు. అగ్రి స్టార్టప్స్ కోసం ప్రత్యేక విభాగమైన స్పార్క్‌టీ ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చర్ రీసెర్చ్ (ఐసీఏఆర్), రాష్ట్ర వ్యవసాయ యూనివర్సిటీల క్లస్టర్ జ్ఞాన కేంద్రం, గణనీయ సంఖ్యలో పాల్గొన్న పలు ప్రధాన పరిశ్రమలకు సంబంధించిన ఉత్పత్తులను ప్రదర్శించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ హైదరాబాద్‌లో ఇంత భారీస్థాయిలో అగ్రి ఎక్స్‌పో జరగడం ఇదే మొదటిసారి అన్నారు. వ్యవసాయంలో వివిధ రకాల యంత్రాలు, వినూత్న ఆవిష్కరణలను ఇక్కడ ప్రదర్శిస్తున్నారని చెప్పారు. ఈ ప్రదర్శన వినూత్న ఆవిష్కర్తలకు మాత్రమే కాకుండా రైతులకు కూడా ఎంతో ఉపయోగపడుతుందని ఆకాంక్షించారు. కిసాన్ ఫోరమ్ కన్వీనర్ నిరంజన్ దేశ్‌పాండే, వ్యవసాయ శాఖ, ఉద్యానవన శాఖలకు సంబంధించిన పలు వురు అతిథులు హాజరయ్యారు.

ఇంటర్ విద్యార్థుల కోసం 'టెలీ మానస్'

- పరీక్షల పట్ల ఒత్తిడి ఉంటే ఫోన్ చేయండి
- టోల్‌ఫ్రీ నెంబర్ 14416
- 24 గంటలూ అందుబాటులో : నవీన్ మిట్టల్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలోని ఇంటర్ విద్యార్థుల్లో పరీక్షల పట్ల భయాన్ని, ఒత్తిడిని పోగొట్టేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. సైకాలజిస్టులు, సైకియాట్రిస్టులను నియమించింది. 24 గంటలూ విద్యార్థులకు టెలీ మెంటల్ హెల్త్ అసిస్టెన్స్ అండ్ నెట్‌వర్కింగ్ అక్రాస్ ద స్టేట్స్ (టెలీ మానస్)ను ఇంటర్ బోర్డు అందుబాటులోకి తెచ్చింది. ఇటీవలి కాలంలో ఇంటర్ విద్యార్థులు ఒత్తిడిని తట్టుకోలేక ఆత్మహత్యలకు పాల్పడుతున్న విషయం తెలిసిందే. ఈ మేరకు ఇంటర్ బోర్డు కార్యదర్శి నవీన్ మిట్టల్ శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఇంటర్ వార్షిక, అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలతోపాటు ఫలితాలు వెల్లడించేంత వరకు ఈ సేవలు అందుబాటులో ఉంటాయని వివరించారు. విద్యార్థులెవరైనా పరీక్షల పట్ల భయం, ఒత్తిడి లేదంటే ఇంటర్ విద్యకు సంబంధించిన ఇతర ఏదైనా సమస్యలుంటే సైకాలజిస్టులు, సైకియాట్రిస్టుల దృష్టికి తీసుకొస్తే కౌన్సిలింగ్ అందిస్తారని తెలిపారు. ఇది ఉచితంగా అందించే సేవలని స్పష్టం చేశారు. టెలీ మానస్ టోల్‌ఫ్రీనెంబర్ 14416కు ఫోన్ చేయాలని కోరారు. టెలీ మానస్ సేవలు కౌన్సిలింగ్, సైకో సోషల్ సపోర్టు అందిస్తుందని పేర్కొన్నారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో డిస్ట్రిక్ట్ మెంటల్ హెల్త్ క్లినిక్‌ల ద్వారా ఉచితంగా సైకియాట్రిక్ సేవలు అందుబాటులో ఉంటాయని వివరించారు. విద్యార్థులు, తల్లిదండ్రులు ఈ సేవలను వినియోగించుకోవాలని సూచించారు.

అద్దంలా ఆర్ అండ్ బీ రోడ్లు : మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి

నవతెలంగాణ - హైదరాబాద్

రాష్ట్రంలో ఆర్ అండ్ బీ రోడ్లు అద్దంలా తయారవుతున్నాయని రాష్ట్ర రోడ్లు భవనాలు శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు. శుక్రవారం నాడు ఎర్రమంజిల్ లోని ఆర్.అండ్.బీ ప్రధాన కార్యాలయంలో ఆర్ అండ్ బీ సెక్రటరీ శ్రీనివాస్ రాజు, స్పెషల్ సెక్రెటరీ విజయేంద్ర బోయి, ఈఎన్‌సీ రవీందర్ రావు, ఇతర అధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా 1170 పీరియాడికల్ రెన్యువల్ రోడ్ల మరమ్మతుల పనుల కోసం రూ . 2875 కోట్లు ముఖ్యమంత్రి మంజూరు చేశారని చెప్పారు. అందులో సుమారు రూ.570 కోట్లతో 232 పనులు ఇప్పటికే పూర్తి చేశామని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 60 ఏజెన్సీలు పనులు చేపట్టాయని, ప్రతీ ఏజెన్సీ వారానికి కనీసం ఒక పని పూర్తి చేయాలని ఆదేశించారు. కావున పురోగతిలో ఉన్న మిగతా 938 పనులను వారానికి 60 చొప్పున నెలలో 240 పనులు పూర్తి చేసేలా టార్గెట్ పెట్టుకొని పని చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. ప్రణాళిక ప్రకారం మూడున్నర నుంచి నాలుగు నెలల్లోపు అంటే జూన్ నాటికి అన్ని పనులు పూర్తి కావాలని మంత్రి స్పష్టం చేశారు. ప్రతీవారం తానే స్వయంగా రోడ్ల వర్క్ ప్రోగ్రెస్ పరిశీలిస్తానని మంత్రి అధికారులతో అన్నారు.

హైదరాబాద్‌లో యూనిస్కాలర్స్ కార్యాలయం

- ప్రారంభించిన టీఎస్ఆర్టీసీ చైర్మెన్ బాజిరెడ్డి గోవర్ధన్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

విదేశాల్లో చదువుకోవాలనుకునే విద్యార్థులకు ఎండ్ టూ ఎండ్ సేవలను అందించడానికి వీలుగా హైదరాబాద్‌లో యూనిస్కాలర్స్ కార్యాలయాన్ని ఓపెన్ చేసింది. శుక్రవారం రాజ్‌భవన్ రోడ్డులో ఈ కార్యాలయాన్ని ఐఆర్ఎస్ఈ డైరెక్టర్ డాక్టర్ సతీశ్‌కుమార్‌తో కలిసి టీఎస్ఆర్టీసీ చైర్మెన్, నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విదేశాల్లో విద్యనభ్యసించే వారికి మెరుగైన సేవలను అందించాలని ఆకాంక్షించారు. యూనిస్కాలర్స్ వ్యవస్థాపకులు అమిత్‌సింగ్ మాట్లాడుతూ...ముంబై, ఢిల్లీ, బెంగుళూరు, చెన్నైలలో తర్వాత హైదరాబాద్‌లో కార్యాలయం ప్రారంభించడం సంతోషకరంగా ఉందని చెప్పారు. విదేశీ యూనివర్సిటీల్లో ఉన్నత విద్యను అభ్యసించాలనే విద్యార్థుల సంఖ్య హైదరాబాద్‌లో 135 శాతం పెరిగిందని తెలిపారు. రాబోయే కాలంలో ఈ సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని భావిస్తున్నామన్నారు. స్టడీలోన్స్, ఆయా విశ్వవిద్యాలయాల్లో కోర్సుల బోధనను పోల్చడం, కెరీర్, కోర్సు మ్యాపింగ్, ఎస్ఓపీ, ప్రాపర్టీ గైడ్‌లైన్స్, తదితర అంశాలపై సూచనలు, సలహాలు ఇచ్చేందుకు తమ సంస్థలో వంద మందికిపైగా కౌన్సిలర్లు ఉన్నారని వివరించారు.

2003 డియస్సీ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ వర్తింపజేయాలి : టీఎస్‌యూటీఎఫ్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

2003 డిసెంబర్ 22కు ముందు నోటిఫికేన్ ఇచ్చి 2004 జనవరి ఒకటి తర్వాత నియామకాలు జరిగిన కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు పాతపెన్షన్ వర్తింపజేస్తూ కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వులను రాష్ట్రంలోనూ అమలు చేయాలని టీఎస్ యూటీఎఫ్ డిమాండ్ చేసింది. ఈ మేరకు టీఎస్ యూటీఎఫ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె.జంగయ్య, చావ రవి శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు.

ఉమ్మడి రాష్ట్రంలో 2003 డియస్సీ నోటిఫికేషన్ 2003 నవంబర్‌లో ఇచ్చారని తెలిపారు. 2004 జులై నాటికి ఫలితాలు వెలువడ్డాయనీ, నియామక ఉత్తర్వులు మాత్రం 2005లో ఇచ్చారని చెప్పారు. అలాంటి ఉపాధ్యాయులు తెలంగాణ రాష్ట్రంలో ఆరు వేల మంది, ఇతర శాఖల్లో మరో ఆరు వేల మంది ఉంటారు. వీరందరికీ పాత పెన్షన్ వర్తింపజేయాలని డిమాండ్ చేశారు.